


నా జీవిత విధానం గాంధేయ మార్గం
నా ఆలోచన సోషలిష్టు తత్వం
- వావిలాల గోపాలకృష్ణయ్య

# జనస్వరం
అక్షరమే ఆయుధం

www. Janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి :**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రికలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పబ్లిసిటీ కొరకు అడ్వర్టయిజ్మెంట్ జన్మదిన శుభాకాంక్షలతో పాటు మరియు ఇతర అన్ని రకముల కార్య క్రమాలతో వగైరా ప్రకటనలు ఇవ్వండి. మరిన్ని వివరములకు మా మెయిల్ ఐడి janaswaramnews@gmail.com ను సంప్రదించండి.



సంపుటి : 01 | సంచిక : 20 | ఎడిటర్ : నరేష్ సాకే | వారసంచిక ( 22-11-2020 ) | పేజీలు : 8

/ janaswaramNEWS / 9642067900


## విశాఖ ద్రోహి విజయసాయి రెడ్డి

జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు టి. శివంకరరావు మరియు బొలిశెట్టి సత్యనారాయణ




విశాఖపట్నం ( జనస్వరం ) : ఆదరిస్తే అభిమానిస్తాం, అనగదొక్కితే తిరగబడతాం అని పర్యావరణవేత్త జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజా ప్రయోజనం లేదు ప్రజలకు సంబంధించింది. విశాఖపౌరహక్కులగురించిమాట్లాడేవారునేతలే కరువయ్యారని, నెల్లూరు వాసి విజయసాయిరెడ్డి విశాఖపట్నం ఎయిర్పోర్ట్ మూసేయాలని కేంద్రానికి ఎందుకు లెటర్ రాశారు. ప్రభుత్వం ఏదైనా ఉంటే మూసి వేయవద్దు అని అడుగుదాం కానీ విచిత్రంగా మూసి వేయమని అడగడం, అసలు విశాఖపట్నం ఎయిర్పోర్ట్ టు ఫేజ్ ఫోర్ లో అభివృద్ధి చెందుతూ ఉంది అభివృద్ధి చెందుతున్న ఎయిర్పోర్టును స్వయంగా రాయలసీమ విజయసాయిరెడ్డి ఆపివేయమని లెటర్ రాయడం దారుణమని, అలాగే శ్రీకాకుళంలో ఎయిర్పోర్ట్ కావాలి, విజయనగరం ఏర్పాటు కావాలన్నారు. జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శంకర్రావు గారు మాట్లాడుతూ ఏ నినాదం వెనుక ఏ వ్యక్తి ప్రయోజనాలు దాగి ఉన్నాయో అని తెలుసుకోలేనంత కాలం ప్రజలు మోసపోతూనే ఉంటారని, ఈ నాయకులు మోసగిస్తూనే ఉంటారు అని నినాదం కామ్రేడ్ లెనిన్ గారు మాటలు ఈ సందర్భంగా గుర్తుకు వస్తున్నాయి. ఎందుకంటే భోగాపురం ఎయిర్పోర్ట్ కన్స్ట్రక్షన్ అయిన వెంటనే 30 సంవత్సరాలు విశాఖ ఎయిర్ పోర్టు మూసివేయాలని చెప్పేసి అక్కడ పనులు ప్రారంభించక ముందే విజయసాయి రెడ్డి లెటర్ రాశారంటే ఎవరిని ( మిగతా 3 లో )

## ఎన్ని ఒత్తిళ్ళు, బెదిరింపులు వస్తున్నా ధైర్యంగా నిలబడుతున్నది జనసైనికులే...



న్యూస్ ( జనస్వరం ) : ప్రజలకు ఎలాంటి ఇబ్బంది... సమస్య ఉన్నా చిత్తశుద్ధితో త్రికరణ శుద్ధిగా స్పందించేది మన జనసేన పార్టీయే... కాబట్టే ఆ సమస్యలు పరిష్కారం అవుతాయి అని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు చెప్పారు. భవిష్యత్తులో అధికారం అందుకోవాలి అంటే క్రియాశీలక సభ్యత్వం చాలా కీలకం... ప్రతి క్రియాశీలక సభ్యుడు కనీసం 50 మందిని ప్రభావితం చేసేలా ఉండాలని చెప్పారు. ప్రతికూల పరిస్థితుల్లో సైతం పార్టీకి అండగా నిలబడే వ్యక్తిత్వం ఉండాలని సూచించారు. పార్టీకి ఉండే జనబలాన్ని ఓట్లుగా మలుచుకోవడంలో గత ఎన్నికల్లో విఫలమయ్యాం... మళ్లీ అలాంటి తప్పులు జరగకుండా పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తామని అన్నారు. బుధవారం మంగళగిరి పార్టీ కార్యాలయంలో రెండో విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమ ప్రక్రియపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ పి.ఎ.సి. ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు, 32 నియోజకవర్గాల ఇంచార్జులు, రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. సభ్యత్వ నమోదు కోసం పార్టీ ఐ.టి.విభాగం ( వివరాలు 5 లో )

## వైస్సార్సీపీ, టీడీపీ, మైనార్టీ ద్రోహులు : జనసేన పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ సభ్యురాలు, పాలవలస యశస్వి గారు



విజయనగరం (జనస్వరం) : కర్నూలు జిల్లా నంద్యాలలో అబ్దుల్ సలాం మరియు కుటుంబ సభ్యుల ఆత్మహత్య సంఘటన పై విజయనగరం జనసేన ఇంచార్జ్, శ్రీమతి పాలవలస యశస్వి గారు మరియు జనసేన మైనార్టీ నాయకులు హుస్సేన్ ఖాన్ జనసేన పార్టీ తరపున స్పందించారు. ఈ సంఘటన పై మంగళవారం ఉదయం విజయనగరం జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి విలేకరులతో యశస్విగారు మాట్లాడుతూ అబ్దుల్ సలాం మరియు కుటుంబ సభ్యుల ఆత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని, ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి దళితుల మీద, మైనార్టీల మీద దాడులు జరుగుతున్నాయని, ఇప్పుడు చనిపోయిన వారికి నష్ట పరిహారం ఇచ్చి చేతులు ( మిగతా 4 లో )

## శ్రీకాళహస్తి ఇంచార్జ్ వినుత చంద్రబాబు ఇంటిపై వైకాపా కార్యకర్తల దాడిని తీవ్రంగా ఖండించిన జనసేన నాయకులు



శ్రీకాళహస్తి ( జనస్వరం ) : శ్రీకాళహస్తి జనసేన నాయకురాలు శ్రీమతి వినుత చంద్రబాబు గారి ఇంటిపై వైకాపా కార్యకర్తలు దాడి చేసి వారి కారును ధ్వంసం చేశారు. వారి ఇంటి అద్దాలను పగలగొట్టారు. ఇది వైకాపా రాక్షస పాలనకు, నిరంకుశ పాలనకు నిదర్శనం కాదా? మొన్న మంగళగిరి జనసేన కార్యకర్తల సమావేశంలో వినుత చంద్రబాబు గారు నోరు విప్పి తనకు మార్చి లోకల్ ఎలక్షన్ లో జరిగిన అవమానాన్ని, వైకాపా నాయకుల అగడాలను, పోలీస్ పక్షపాత వైఖరిని జనసేనాని శ్రీ పవన్ కళ్యాణ్ గారికి తెలియజేసారు. అధికార శ్రీకాళహస్తి వైకాపా ఎమ్మెల్యే అనుచరులు శ్రీకాళహస్తిలో గుండాయిజం చేస్తూ, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ వారి ఆస్తులను ధ్వంసం చేస్తూ అరాచకాలు చేస్తున్నారని జనసేన నాయకులు ధ్వజమెత్తారు. స్థానిక ఎన్నికల్లో వైసీపీకి బుద్ధి బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు.

## ఆకువీడులో జనసేన – బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో రోడ్డు నిర్మాణం కోసం పాదయాత్ర చేసిన కార్యకర్తలు




తూర్పు గోదావరి ( జనస్వరం ) : ఆకివీడు మండల జనసేన బీజేపీ పార్టీల ఆధ్వర్యంలో గుమ్ములూరు శివారు నుంచి చినకాపవరం పెదకాపవరం మీదుగా క్రొవ్విడి వరకు రోడ్డు నిర్మాణం చేయాలని డిమాండ్ చేస్తూ పాదయాత్ర చేయడం జరిగింది. అనంతరం రోడ్డు సమస్యల్ని వెంటనే పరిష్కరించాలి అని కోరుతూ స్థానిక ఎమ్మార్వో మరియు ఎండివో కార్యాలయాల్లో ఆకివీడు మండల జనసేన బీజేపీ పార్టీల తరపున వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. అధికారులు నాయకులు ఇప్పటికైనా మేలుకొని ప్రజల రోడ్డు సమస్యల్ని పరిష్కరించాలని జనసేన బీజేపీ పార్టీల తరపున డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ రోడ్డు సమస్యను వీలయినంత తొందరలో పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున నిరసన, ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జనసేన నాయకులకు మరియు జనసైనికులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## కర్నాటకలో 60 కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించిన కన్నడ జనసైనికులు



కర్ణాటక ( జనస్వరం ) : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో సాగుతున్న జనసేవా కార్యక్రమాలు తెలుగు రాష్ట్రాలను దాటి పొరుగు రాష్ట్రాలకు సైతం పాకాయి. జనసైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులు కష్టాల్లో ఉన్న నిరు పేదలను ఆదుకునే క్రమంలో నిత్యం సేవా కార్యక్రమాలు చేపడుతూనే ఉన్నారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని కర్ణాటక రాష్ట్రంలో 60 నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అఖిల కర్ణాటక పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమాన సేవా సంఘం ఆధ్వర్యంలో కోలార్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో తమవంతు పేదలకు అండగా నిలుస్తున్నట్లు ఈ సందర్భంగా ఆనంద్ తెలిపారు. సినిమాలే కాదు రాజకీయ పరంగా కూడా పార్టీ సిద్ధాంతాలు అంటే మాకు ఇష్టమని కర్ణాటక జనసైనికులు కొనియాడారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

## సంపాదకీయం

# ఉచిత పథకాలు, తాయిలాలతో అభివృద్ధి సాధ్యమా ?



ఉచిత పథకాలు, తాయిలాలుతో అభివృద్ధి సాధ్యమా? ప్రజల జీవన ప్రమాణాలు పెంపుదల సామాజిక అభివృద్ధి సాధన, వ్యక్తిగత అభివృద్ధి కోసం ప్రభుత్వాలు దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పథకాలు ప్రవేశ పెట్టాల్సి ఉంది. ప్రభుత్వం ప్రజాకర్షణ కోసం దాని ఖజానాని దివాళా తీయించడం ఈరోజుల్లో ఎక్కువ అయిపోయింది. పండిట్ నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడు ప్రాజెక్టులు, విద్యుత్, రహదారులు ఏర్పాటు కార్యక్రమాలు చేపట్టడం వలన నేడు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ప్రతీ రాష్ట్రంలో సాగునీరు, త్రాగునీరు కొరత లేకుండా ఉంది. ఆంధ్ర రాష్ట్ర ఉమ్మడి ముఖ్యమంత్రి గా భాద్యతలు చేపట్టిన ప్రకాశం పంతులు ప్రాజెక్టులను ఆధునిక దేవాలయాలుగా అభివర్ణించి ప్రకాశం బ్యారేజీ, ధవళేశ్వరం ఆనకట్ట వంటి నిర్మాణాలు చేపట్టి రాష్ట్రాన్ని సుభిక్షం చేశారు. ఇందిరాగాంధీ హయాంలో " గరీబి హటావో" నినాదంతో ప్రవేశపెట్టి 20 సూత్రాల పథకం వల్ల ప్రజలు విద్యా, ఆర్థిక, సామాజిక రంగాలలో గణనీయమైన పురోభివృద్ధి సాధించారు.

ఇక మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు అప్పటి సామాజిక పరిస్థితులు దృష్టిలో ఉంచుకొని 1983 లో అధికార పగ్గాలు చేపట్టిన ఎన్టీఆర్ కూడు, గుడ్డ, నీడ కల్పనలో భాగంగా కిలో 2 రూపాయలకే బియ్యం, జనతా వస్త్రాల పథకం, ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం ప్రవేశ పెట్టి అందరి మనస్సులో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు. తరవాత చంద్రబాబు నాయుడు, వైఎస్సార్ ఉచిత పథకాలకు తెరతీశారు. చంద్రబాబు హయాంలో రంజాన్ తోఫా, సంక్రాంతి కానుకలు ఇతర వర్గాల వారికి ఉచిత కానుకలు అందజేశారు. ఈ పథకాలను డీలర్లు సొమ్ము చేసుకున్నారనే అభియోగం ఉంది. కావలసినవి తోఫాలు ,కానుకలు కావు వేళకు నాణ్యమైన సరుకులు. కావాల్సినవి పసుపు కుంకుమ కాదు, ప్రజల కోసం అభివృద్ధి పనులు కావాలి.

ఇక వైఎస్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం పేదలకు వరమే అయినా, ఈ పథకం అమలులో అనేక లోపాలు ఉండడంతో ఆసుపత్రుల యాజమాన్యాలు సొమ్ముచేసుకుంటున్నారనేఆరోపణలు ఉన్నాయి. "పేరు గొప్ప ఊరు దిబ్బ" అన్న చందంగా పథకాలకు తండ్రి, కొడుకుల పేర్లు పెట్టుకుని, ప్రజల సొమ్ము ప్రయివేటు పరం చేస్తున్నారు. ఇక ప్రస్తుత ప్రభుత్వం చాలా ఉచిత పథకాలను ప్రవేశ పెట్టింది. అమ్మఒడి, చేయూత, వృత్తి దారులకు, కళాకారులకు చేయూత, పింఛన్లు పెంపుదల, రైతు భరోసా వంటి పథకాలు మంచివే. అయితే ఈ పథకాలకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నప్పుడు పూర్తి స్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించాలి. ఈ ఉచిత పథకాలు మరియు తాయిలాలు కోసం ప్రభుత్వం, మౌలిక సదుపాయాల కోసం, విద్య కోసం మరియు వివిధ కార్పొరేషన్ల నుండి నిధులను బదిలీ చేసుకుంటుంది. పైగా ఇచ్చే తాయిలాలు కూడా తమ వారికే లబ్ది చేకూరేవిధంగా, తమకి అక్కరలేని వర్గాలకు అందకుండా పక్షపాత ధోరణి తో వ్యవహరిస్తోంది. పెంచాల్సినవి ప్రభుత్వ బడులల్లో మౌలిక సదుపాయాలు, పెరగాల్సింది ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య, హాజరు అంతే కానీ అమ్మ ఒడి పేరుతో ప్రవేటు పాఠశాలలకు,అనర్హులకు దోచిపెట్టడం కాదు. ప్రస్తుత ప్రభుత్వం ఆవలంభిస్తున్న విధి విధానాలు తెలియక సామాన్య ప్రజలు మోసపోతున్నారు. ఏపీలో కరోనా వ్యాప్తి మొదలయ్యాక క్షీణించడం మొదలుపెట్టిన ఆర్థిక పరిస్థితిలో ఇప్పటికీ ఏ మార్పు లేదు. అప్పట్లో జీతభత్యాలు ఇచ్చేందుకు కూడా డబ్బుల్లేకపోవడంతో సగం చెల్లింపులే చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటికీ దాదాపు అదే పరిస్థితుల్లో ఉంది. కాకపోతే ఆలస్యంగా చెల్లింపులు పూర్తి చేస్తున్నారు. అయినా రాష్ట్రంలో సంక్షేమ పథకాల పందేరం మాత్రం నిరాటంకంగా కొనసాగుతూనే ఉంది. ఈసారి పింఛన్ ఎప్పుడిస్తుందో తెలియని పరిస్థితి.

"కూసే గాడిద వచ్చి మేసే గాడిదని చెడగొట్టినట్లు" కష్టపడి సంపాదించ కునే వాడికి సోమరి చేసే విధంగా ప్రభుత్వం తాయిలాలు ప్రకటించడం ఆహ్వానించదగ్గది కాదు. విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు కల్పించకుండా దీవెన, కానుకలు ఇవ్వడం ఎంత వరకు సబబు. ఒక చేత్తో ఇచ్చి, మరొక చేత్తో లాక్కోడం విధానాన్ని ప్రస్తుత ప్రభుత్వం పాటిస్తున్న విధానం. ఒకచేత్తోఇస్తున్నారుమరోచేత్తోలాక్కుంటున్నారు. రైతుకు కావాల్సింది గిట్టుబాటు ధర మరియు సరైన సమయానికి ఎరువులు అనే భరోసా అంతే కానీ ఊరకనే ఇచ్చే సొమ్ము ఏమాత్రం కాదు. రైతుకి ప్రతి సంవత్సరం 7500 ఇస్తున్నాడు. కానీ, గిట్టుబాటు ధర లేక, దళారీల వ్యవస్థతో ఏకరాకు దాదాపుగా 20వేల రూపాయల నష్టపోతున్నాడు. మత్స్యకార భరోసా అని సొమ్ములు ఇచ్చి, డీజిల్ మీదపన్నులుపెంచిఇచ్చినసొమ్ములాగేస్తున్నారు. ఆసరా, భరోసా, కానుక, తోఫా అని పేర్లు పెట్టి ఇచ్చినవన్ని కరెంటు, బస్సు, పెట్రోల్ చార్జీలు పెంచి లాగేస్తున్నారు నేతన్న హస్తం అని ఇచ్చి, నూలు రేట్లు పెంచి కుడి చేత్తో ఇచ్చి ఎడమ చేత్తో లాగేస్తున్నారు. వాహన మిత్ర పేరుతో రూపాయి ఇచ్చి, పెట్రోల్ చార్జీలు, జరిమానాలతో రెండు రూపాయలు లాగేస్తున్నారు.. వీటి వలన ప్రజలపై చెడు ప్రభావం పడుతుంది. ఎప్పుడు ప్రభుత్వం ఉచితానుచితాలు ఇస్తుందా అని ఎదురుచూస్తు కష్టపడటం మానేసే రోజులు ముందు ఉన్నాయి.

సాధారణంగా ఏ రాష్ట్రంలో అయినా అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమానంగా పరుగులు తీయిస్తామని ప్రభుత్వాలు చెబుతుంటాయి. అయితే వీటి అమల్లో కీలకమైన ఉద్యోగుల జీతభత్యాలను పెండింగ్ లో పెట్టి వాటిని పరుగులు తీయించే దుస్సాహసం ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా చేయదు. ఎందుకంటే ప్రభుత్వ పాలన కానీ, పథకాల అమలు కానీ చేయాలంటే తిరిగి అదే ఉద్యోగులు తప్పనిసరి కాబట్టి. కానీ ఏపీలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంటోంది. తీవ్ర ఆర్థిక సంక్షోభం ఉన్నా లెక్కచేయకుండా సంక్షేమ పథకాల వైపు ప్రభుత్వం పరుగులు తీస్తుంది. గతేడాది అధికారంలోకి వచ్చేందుకు వైసీపీ ఓటర్లకు ఎన్నో హామీలు గుప్పించింది. వాటన్నింటినీ తూచా తప్పకుండా అమలు చేయాలని ఆదేశాలు ఇస్తున్నారు. ఉన్న వాటికి తోడు నెలకో కొత్త పథకం జాబితాలో వచ్చి చేరుతోంది. హామీ ఇచ్చిన పథకాలకు తోడు ఎప్పటికప్పుడు తోచిందే తడవుగా కొత్త పథకాలను కూడా ప్రకటించేస్తున్నారు. దీంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తలకిందులవుతోంది. ప్రభుత్వం ఇలా ఉచిత పథకాల పేరుతో ధనం వెదజల్లుతుంటే, ఆ మొత్తాన్ని సాధారణ పౌరులే తిరిగి చెల్లించాలి. ఎప్పుడు పన్నులు ధనవంతులే చెల్లించరు, పేదవారు కూడా అగ్గిపెట్టెలు నుండి వజ్రాల వరకు పన్నులు చెల్లించవలసి ఉంటుంది.

ఓట్ల రాజకీయం పక్కనపెట్టి డోర్ టూ డోర్ సర్వే నిర్వహించి అర్హులకు పథకాలు అందేవిధంగా ప్రయత్నించాలి.అంతే కాకుండా ప్రజలు సోమరితనం వైపు దృష్టి సారించకుండా బ్రతకడం నేర్చుకునే విధంగా ప్రభుత్వం అవగాహన కల్పించకుంటే ఉచిత పథకాలు అందించే రాష్ట్రాలు "వెనిజులా "దేశంలా మారే ప్రమాదముందని మేధావులు హెచ్చరిస్తున్నారు. రాజకీయ పార్టీలు ఓటరు యొక్క విధేయత గెలవడానికి ఎన్నికల సమయానికి లేదా ఎన్నికల ముందు ఉచిత పథకాలను ప్రారంభిస్తున్నాయి. ప్రభుత్వాలు దీర్ఘకాలిక ప్రాజెక్టులపై దృష్టి పెట్టాలి అంతే కానీ ఉచిత పథకాలపై కాదు.నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్ (NUEPA) వారు కూడా ఉచిత పథకాలు అంత మంచివి కాదు అని పేర్కొన్నారు. దీంతో ఇదంతా ఓ ఫాల్స్ ప్రెస్టేజ్ వ్యవహారంగా మారిపోతోంది. సాధారణ ప్రజలకు అభివృద్ధిని అందించడంలో పార్టీలు మరియు ప్రభుత్వాలు విఫలమవడం "ఫ్రీబీస్" యొక్క దృగ్విషయానికి దారితీసింది. ఉచిత పథకాల వలన ప్రభుత్వ వ్యయం పెరుగుతుంది. దీని మూలంగా లోటు పెరుగుతుంది. అవసరమైన పనులకు, ప్రాజెక్టులకు నిధులు సరిపోవు. ఉచిత పథకాలు మరియు సబ్సిడీలు అధికంగా ఇస్తే అది పరోక్షంగా ప్రజల దగ్గర ఉండే డబ్బును పెంచుతుంది, ప్రజలు అనవసరంగా డబ్బు ఖర్చు చేయడం ప్రారంభిస్తారు, ఇది డిమాండ్ - సరఫరా అసమతుల్యత గొలుసుకు దారితీస్తుంది, డిమాండ్ పెరుగుతుంది కాబట్టి ధరలు పెరుగుతాయి మరియు ద్రవ్యోల్బణం ఆర్థిక వ్యవస్థకు మంచిది కాదని మనకు తెలుసు. ప్రజలకు కావాల్సింది ఉపాధి,నాణ్యమైన సరుకులు,మేలు రకం ఎరువులు, ఉన్నత ప్రమాణాలు కలిగిన విద్య అంతే కానీ ఉచిత పథకాలు, తాయిలాలు కావు.

పురాణాల్లో బాగా ప్రాచుర్యం ఉన్న ఉచితాల గురించి ఒక సన్నివేశాన్ని మీకు వివరిస్తాను.

కృష్ణుడు ధర్మరాజుని ఒక రాజ్యానికి తీసుకు వెళ్ళాడు. ఆ రాజ్యం మహాబల చక్రవర్తి గారి పాలనలో ఉండేది. అక్కడ ఒకరి ఇంట్లోకి వెళ్లి నీళ్లు అడిగారు. ఆ ఇంటిలోని ఆమె వారికి బంగారు గ్లాసులో నీళ్లు ఇచ్చింది. వారు తాగేసాక ఆమె ఆ గ్లాస్ ను బయట విసిరేసింది ! ధర్మరాజు ఆమెతో.. ఏంటమ్మా బంగారాన్ని దాచుకోవాలి కానీ ఇలా వీధిలో పడేస్తే ఎలా? అని చెప్పడంతో ఆమె మా రాజ్యంలో ఒక్కసారి వాడిన వస్తువును మళ్ళీ వాడము అని బదులు చెప్పి లోనికి వెళ్ళిపోయింది!!! ఆ రాజ్యపు సంపదను గురించి ఆలోచిస్తూ ఆశ్చర్యపోయాడు ధర్మరాజు. ఇక రాజును కలవడానికి ఇద్దరు వెళ్లారు. రాజా... ఈయన ప్రపంచంలోనే ఎక్కువ ధర్మాలు చేసిన వ్యక్తి. పేరు ధర్మరాజు అని చెప్పాడు. అయినా ఆ రాజు ధర్మరాజు ముఖం కూడా చూడలేదు సరికదా కృష్ణుడితో ఇలా అన్నాడు. కృష్ణా... మీరు చెప్పిన విషయం సరే కానీ నా రాజ్యంలో ప్రజలకు సరిపడా పని ఉన్నది, అందరి దగ్గరా సంపద బాగా ఉన్నది, నా రాజ్యంలో అందరికి కష్టపడి పనిచేయడం ఇష్టం, ఇక్కడ బిక్షం తీసుకోవడానికి ఎవరూ సిద్ధంగా లేరు. అందువల్ల దానధర్మాలకు ఇక్కడ తావులేదు, ఇక్కడ ఎవరికీ దానాలు తీసుకోవాల్సిన అవసరం లేదు... ఈయన రాజ్యంలో బీదవాళ్లు ఎక్కువగా ఉన్నట్టు ఉన్నారు... అందుకే అందరూ దానాలు అడుగుతూ వస్తున్నారేమో ఈయన రాజ్యంలో అంతమందిని పేదవారిగా ఉంచినందుకు ఈ రాజు మొఖం చూడాలంటే నేను సిగ్గుపడుతున్నాను అన్నారు! తన రాజ్యస్థితిని తలచి సిగ్గుపడి తల దించుకున్నాడు ధర్మరాజు! సహాయం అనే పేరుతో ప్రజలు అడుక్కుతినేలా మార్చడం... ఉచితం అనే పేరుతో ప్రజలను సోమరులుగా మార్చిన దేశం ఎప్పటికైనా తల దించుకోవాల్సిందే అని చక్కగా వివరించారు.

By
గణేష్ నాయుడు టంకాల
ట్విట్టర్ ఐడి : @SingleHand_gani

విశాఖ ద్రోహి విజయసాయిరెడ్డి

( మొదటి పేజీ తరువాయి )

ఎవరిని సంప్రదించి రాశారు ప్రస్తుతం రాయవలసిన అవసరం ఏముంది? ఈ లెటర్ రాయడం వెనుక ప్రజా ప్రయోజనం ఏమైనా ఉందా? అసలు విశాఖపట్నం నైసర్గిక స్వరూపం పై మీకు అవగాహన ఉందా, విశాఖపట్నం ఎయిర్ కార్గోకి అనుకూలంగా ఉంటుంది. 60 లక్షలకు పైగా ప్రయాణికులు భవిష్యత్తులో పెరుగుతారని ఎయిర్ పోర్ట్ ఆఫ్ ఇండియా అథారిటీ అంచనాలో ఉంది. ఈ విషయాలు మీకు ఏమైనా అవగాహన ఉందా? మీరు ఇష్టానుసారంగా వ్యవహరిస్తే విశాఖ వాసులు మీకు తీవ్రమైన గుణపాఠం చెబుతారు నెల్లూరులో చేయవలసింది మీరు విశాఖ మీద గుదిబండలా వచ్చి విశాఖపట్నం వాసులకు ద్రోహం చేయాలంటే జనసేన పార్టీ ఊరుకోదు. భోగాపురం ఎయిర్పోర్ట్ కట్టడంసంతోషం ఇంకా ప్రతి జిల్లాకు ఒక ఎయిర్పోర్ట్ కడతామని చెప్పారు కదా కట్టండి కానీ, భోగాపురం ఎయిర్ పోర్ట్ కడుతున్నామని విశాఖ ఎయిర్పోర్ట్ మూసి వేయడం అనేది చాలా దురదృష్టకరమైనది, చాలా బాధాకరమైనది. ఇందులో మీ ప్రయోజనాలు ఏమి దాగున్నాయి? మీ వ్యాపార ప్రయోజనాలు ఏమి దాగున్నాయి? ఇవన్నీ విషయాలు విశాఖపట్నం ప్రజలకు తెలియవలసిన విషయం ఉంది విజయసాయిరెడ్డి గారు... ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ అని చిన్న బూచి చూపించి విశాఖపట్నానికి నష్టం చేకూర్చే విధంగా ఉంటే పోరాటం తప్పదు అని అన్నారు.

## రైలు ప్రమాదంలో రెండు కాళ్ళు కోల్పోయిన యువకునికి జనసేన ఆర్థిక సహాయం



శ్రీకాకుళం ( జనస్వరం ) : మూడేళ్ల క్రితం రైలు ప్రమాదంలో రెండు కాళ్ళు పోగొట్టుకున్న శ్రీకాకుళం జిల్లా పొందూరు మండలం బలరాం పేట గ్రామానికి చెందిన మోర అన్నం నాయుడుకు (29) బుధవారం జనసేన పార్టీ తరుపున టెక్కలి నియోజకవర్గ ముఖ్య నాయకులు కూరాకుల యాదవ్, అట్టాడ శ్రీధర్ లు రూ.10,000నగదు మొత్తాన్ని సహాయంగా అందజేశారు. దాతల సహాయం కోసం ఆయన తల్లిదండ్రులు ఎదురు చూస్తున్న తరుణంలో ఖమ్మం జిల్లా జనసేన పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు మదార్ (బన్నీ) తన సేవా భావంతో ఆ యువకునికి 10 వేలు ఆర్థిక సహాయాన్ని టెక్కలి జనసేన పార్టీ నాయకుల ద్వారా ఈ సందర్భంగా అందించారు. సహాయం చేయడానికి ముందుకు వచ్చిన మదార్ ( బన్నీ ) గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు బాధిత కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో పసుపు రెడ్డి సోమేష్, రాయి సునీల్, బొద్దేపల్లి వెంకటేష్, తోట శ్యామ్, హనుమంతు దిలిప్ తదితరులు పాల్గొన్నారు.

## మృత్యుఘోష వినబడదా? జనసేన పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర, మద్దతు తెలిపిన బీజేపీ



తూర్పు గోదావరి ( జనస్వరం ) : నిత్యం రోడ్డు ప్రమాదాలతో ప్రజల ప్రాణాలు పోతున్నా ప్రభుత్వానికి పట్టడం లేదని జనసేన, బీజేపీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. పెందుర్తి నుంచిఎస్.కోటవరకురహదారివిస్తరణ,అభివృద్ధి కోరుతూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం పాదయాత్ర చేపట్టారు. బీజేపీ శ్రేణులు పాల్గొని మద్దతు తెలిపారు. జిల్లా సరిహద్దు చింతలపాలెం నుంచి కొత్తవలస (సుమారు 6 కిలోమీటర్లు మేర ) జంక్షన్ వరకు పాదయాత్ర చేశారు. కొత్తవలస జంక్షన్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జనసేన నియోజకవర్గం నాయకులు వబ్బినసన్యాసి నాయుడు, వబ్బిన సత్తిబాబు, బీజేపీ నియోజకవర్గ ఇంచార్జీ సి.హెచ్.అర్.కె.ప్రసాద్, కొత్తవలస అధ్యక్షుడు సి.హెచ్.అప్పారావు మాట్లాడారు. కొత్తవలస – పెందుర్తి మధ్య రహదారి పూర్తిగా పాడవడంతో రోడ్డు ప్రమాదాలు సర్వసాధారణయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. ట్రాఫిక్ కూడా పెరగడంతో రోడ్డెక్కాలంటే ప్రజలు భయపడుతున్నారన్నారు. ఈ రహదారిని అభివృద్ధి చేస్తే విద్య, వాణిజ్య, పారిశ్రామిక, పర్యాటకంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని చెందుతున్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి నాలుగు వరుసల రహదారిగా (డబుల్ రోడ్డు) అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే ప్రజలను సమాయత్తం చేసి పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పాదయాత్రలో జనసైనికులు, బీజేపీ కేడర్ ఉత్సాహంగా పాల్గొనారు. ప్రజల నుంచీ భారీ మద్దతు లభించింది. నిరసన ర్యాలీని ఆయా గ్రామాల ప్రజలు స్వాగతించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు రామేశ్ శివాజీ, వబ్బినసతీష్, గొరపల్లి రవికుమార్,సుంకరి అప్పారావు, ఎం.శ్రీను, జె.సత్తిబాబు, రావాడ నాయుడు, నక్కరాజు సతీష్, మళ్ల రాజు, కన్నాజీ, వెంకటేష్,పులిబంటి సంతోష్, విజయ్ కుమార్, డి.రాజు జనసైనికులు, బీజేపీ నాయకులు మాన్యం దేముడు, రూపేష్, యలమంచిలి ప్రసాద్ పాల్గొన్నారు.

## 88వార్డ్ సత్తివానిపాలెం గ్రామంలో డ్రైనేజీ, రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరసన



విశాఖపట్నం (జనస్వరం): విశాఖపట్నం 88వ వార్డ్ సత్తివానిపాలెం గ్రామం, పెందుర్తి నియోజకవర్గం లో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడం వలన ప్రజలు వ్యాధితో బాధ పడుతున్నా, రోడ్డు విస్తరణ జరగకపోవడం వలన యాక్సిడెంట్ జరిగిన, ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల జనసేన పార్టీ ఆధ్వర్యంలో వబ్బిన జనార్ధన్ శ్రీకాంత్ కార్పొరేటర్ అభ్యర్థి అధ్యక్షతన ప్రభుత్వంపై నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. శ్రీకాంత్ గారు మాట్లాడుతూ ప్రజలకు మౌలిక సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ, ఒకప్పుడు పంచాయతీ గా ఉన్న ఈ ప్రాంతం జివిఎంసిలో విలీనమైన అభివృద్ధి మాత్రం నోచుకోలేదని డ్రైనేజీ లేక పోవడం వల్ల మురికి నీరు నిల్వ ఏర్పడి ప్రజలు వ్యాధికి గురవుతున్నారని, రోడ్డు విస్తరణ చేయకపోవడం వలన యాక్సిడెంట్ కి ఎక్కువ అయి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వాన్ని వెంటనే మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో శంకర్, ఈశ్వర్, నాయుడు, రూపేష్, జనసైనికులు, మహిళలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## జొన్నాడ గ్రామంలో జనసేన కార్యవర్గ కమిటీ ఏర్పాటు



కొత్తపేట ( జనస్వరం ) : కొత్తపేట నియోజకవర్గం జొన్నాడ గ్రామంలో జనసేన పార్టీ మీటింగ్ శ్రీ బండారు శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో జరిగింది, మీటింగ్ లో జనసేన పార్టీ గ్రామ కార్యవర్గాన్ని, కమిటీ ని ఎన్నుకోవటం జరిగింది. గ్రామ జనసేన నాయకులు చెల్లె రాజశేఖర్, శివశంకర్ వరప్రసాద్, జొన్నాడ గ్రామ జనసేన అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డ చింతలపూడి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఎన్నుకోబడ్డ జొన్నాడ శ్రీనివాస్ గార్లు మాట్లాడుతూ గ్రామంలో జనసేన బలోపేతానికి శాయశక్తులా కృషి చేసి వచ్చే ఎన్నికల సమయానికి 100% పార్టీ విజయానికి కృషి చేస్తామని, నీతిగా నిజాయితీగా అందరిని కలుపుకుని కొత్తపేట నియోజకవర్గం లో బండారు శ్రీనివాస్ గారిని రాష్ట్రంలో పవన్ కళ్యాణ్ గారి నాయకత్వన్ని గెలిపించుకుంటామని వాగ్దానం చేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో 30 మంది జనసైనికులు పార్టీ కండువా కప్పుకుని జనసేన పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది. జనసేన పార్టీలోకి మరింత చేరికలు లక్ష్యంగా పని చేయాలని జనసైనికులకు సూచించారు.

## మైలవరంలో జనసేన పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం



మైలవరం ( జనస్వరం ) : మైలవరం నియోజకవర్గం విజయవాడ రూరల్ మండలంలోని జక్కంపూడి షాబాధ్ గ్రామంలోజనసేన పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశం ఎజెండా గా నూతన గ్రామ కమిటీలను ఎన్నుకోవడం మరియు గ్రామ సమస్యలు గూర్చి చర్చించడం. వచ్చే స్థానిక ఎన్నికలలో జనసేన పార్టీని గ్రామాలలో జనసేన జెండా ఎగురవేయాలని బలంగా నిశ్చయించుకున్నారు. ఈ సమావేశానికి అధికార ప్రతినిధి మరియు మైలవరం నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ అక్కల రామెహనరావు( గాంధీ) గారు మరియు విజయవాడ రూరల్ మండల జనసేన పార్టీ నాయకులు పవన్ కళ్యాణ్ అభిమానులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న యనాదయ్య కుటుంబానికి రూ.15,000 ఆర్థిక సహాయం చేసిన జనసేన వీర మహిళలు, జనసైనికులు



నెల్లూరు ( జనస్వరం ) : నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలంలో కన్నెమరకల యనాదయ్య కుటుంబానికి బుధవారం రూ. 15000 కోట్టె వెంకటేశ్వర్లు గారు ఆర్థికసాయం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఇల్లు గడవని స్థితిలో ఉన్న యనాదయ్య కుటుంబాన్ని గుర్తించి మర్రిపాడుమండల జనసేన నాయకులు చిన్నా జనసేన, జనసేన వీరమహిళలు, జనసైనికుల సహయ సహకారాలతో అందజేయడం జరిగింది అన్నారు. మర్రిపాడు మండలంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ జనసేన బలోపేతానికి కృషి చేస్తున్న చిన్నా జనసేన టీం ను అభినందించారు. అనంతరం చిన్నా మాట్లాడుతూ యానదయ్య కుటుంబానికి ఆర్థికసాయం అందచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో ఎవరికి ఏం కష్టం వచ్చినా సహాయం చేయడానికి ముందుంటామని చిన్నా జనసేన టీమ్ అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల ప్రచార కార్యదర్శి ఉదయ్, మండల నాయకులు గంటా అంజి, చందు, రమేష్ పాల్గొన్నారు.

## వైస్సార్సీపీ, టీడీపీ, మైనార్టీ ద్రోహులు

( మొదటి పేజీ తరువాయి )

చేతులు దులుపుకుంటున్నారని, గత టీడీపీ ప్రభుత్వంలో కూడా ఇలాంటి సమస్యలే వచ్చాయని, ఈ రెండు ప్రభుత్వాలు మైనార్టీ ద్రోహులే అని ధ్వజమెత్తారు. వీరికి ప్రభుత్వమే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

జనసేన మైనార్టీ నాయకులు హుస్సేన్ ఖాన్ మాట్లాడుతూ అబ్దుల్ సలాం మరియు కుటుంబ సభ్యుల ఆత్మహత్య సంఘటన చాలా బాధాకరం అని దీనికి కారకులైన వారిని కఠినంగా శిక్షించి ఆ కేసును సీబిఐ వారికి అప్పగించాలని డిమాండ్ చేశారు. లేని యెడల జనసేన పార్టీ తరపున రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని చెప్పారు. ఈ సమావేశం లో జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు, జనసేన సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణారావు (బాలు), మరియు జనసేన కార్పొరేట్ అభ్యర్థులు ఎంటి.రాజేష్, దాసరి యోగేష్, లోపింటి కళ్యాణ్, జనసైనికులు హబీబ్, భవాని, రాజు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నాయకుడు ఇటికోటి క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో జనసైనికుల ఆత్మీయ సమావేశం



అనంతపురం ( జనస్వరం ) : చెన్నేకొత్తపల్లి మండలంలోని బసంపల్లి గ్రామంలో జనసేన పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశంలో జనసేన పార్టీ భవిష్యత్ కార్యాచరణ గురించి మరియు పార్టీ బలోపేతం గురించి చర్చించడం జరిగింది. అలాగే బసంపల్లి పంచాయతీలోని కొన్ని ప్రజా సమస్యల మీద చర్చించడం జరిగింది. ఇటికోటి క్రాంతి కుమార్ మాట్లాడుతూ మండలం లో గ్రామ గ్రామాన పార్టీ మరింత బలోపేతం దిశగా ముందుకెళ్లాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లో గెలుపే లక్ష్యంగా ముందుకెళ్లాలని మండల శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. జనసైనికులు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా ముందుగా స్పందించి పరిష్కారం చెప్పేది ఒక్క జనసేన మాత్రమే అని ఆయన అన్నారు. పార్టీలతో, కులాలతో మతాలతో సంబంధం లేకుండా అందరికి సమాన్యాయం చేసేది ఒక్క జనసేన మాత్రమే అని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు మరియు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సమస్యలపై స్పందించే, ప్రభుత్వాన్ని ప్రశ్నించే, వివరాణాత్మకంగా రాయగల అభిరుచి మీకు ఉందా ? వాటిని జనస్వరం సంపాదకీయం నందు పాఠకులతో పంచుకోవాలని అనుకుంటున్నారా ?

అయితే మా వాట్సప్ / టెలిగ్రామ్ 9642067900 నందు సంప్రదించగలరు.

## ప్రొద్దుటూరు కూరగాయల మార్కెట్ తరలించడాన్ని జనసేన తీవ్రంగా ఖండిస్తుంది




కడప ( జనస్వరం ) : కడప జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన రాయలసీమ జాయింట్ కన్వీనర్ సుంకర శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రొద్దుటూరు శివాలయం సర్కిల్ వద్ద ఉన్న కూరగాయల మార్కెట్ తరలించాలని అధికార పార్టీ నేతలు ప్రయత్నిస్తున్నారు. కూరగాయల మార్కెట్ ద్వారా దాదాపు 5 వేల మంది కార్మికులు ఉపాధి పొందుతున్నారు. ప్రతి పక్షం లో ఉన్నప్పుడు ఎమ్మెల్యే రాచమల్లు కూరగాయల మార్కెట్ తరలించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఇప్పుడు అధికారం వచ్చాక మాట మార్చి కూరగాయల మార్కెట్ తరలిస్తున్నారు. పేద ప్రజలకు అండగా ఉండాల్సిన ఎమ్మెల్యే అభివృద్ధి ముసుగులో నీచ రాజకీయాలు చేస్తున్నారు. ఎమ్మెల్యే రాచమల్లు ధనదాహానికి పాల్పడుతూ పేద ప్రజల కడుపులు కొడుతున్నారు. ఎమ్మెల్యే రాచమల్లు అకృత్యాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయన్నారు. కూరగాయల మార్కెట్ పై నిర్ణయాన్ని మార్చుకొని పక్షంలో జనసేన పేద ప్రజల పక్షాన పోరాడటానికి సిద్ధంగా ఉంది. అవినీతి రహిత పాలన అని చెప్పే అర్హత వైసీపీ కి లేదు. జిల్లా వ్యాప్తంగా భూ కబ్జాలు మితిమీరి పోతున్నాయి. అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నగర అధ్యక్షుడు మాలే శివ, రామ్ సిద్దు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఆకువీడులో జనసేన — బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో రోడ్డు నిర్మాణం కోసం పాదయాత్ర చేసిన కార్యకర్తలు




పశ్చిమగోదావరి ( జనస్వరం ) : పశ్చిమ గోదావరి జిల్లా ఉండి ఈ రోజు ఆకివీడు మండల జనసేన బీజేపీ పార్టీల ఆధ్వర్యంలో గుమ్ములూరు శివారు నుంచి చినకాపవరం పెదకాపవరం మీదుగా క్రొవ్విడి వరకు రోడ్డు నిర్మాణం చేయాలని డిమాండ్ చేస్తూ పాదయాత్ర చేయడం జరిగింది. అనంతరం రోడ్డు సమస్యల్ని వెంటనే పరిష్కరించాలి అని కోరుతూ స్థానిక ఎమ్మార్వో మరియు ఎండివో కార్యాలయాల్లో ఆకివీడు మండల జనసేన బీజేపీ పార్టీల తరపున వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. అధికారులు నాయకులు ఇప్పటికైనా మేలుకొని ప్రజల రోడ్డు సమస్యల్ని పరిష్కరించాలని జనసేన బీజేపీ పార్టీల తరపున డిమాండ్ చేస్తున్నాం అని నాయకులు అన్నారు. ఈ రోడ్డు సమస్యను వీలయినంత తొందరలో పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున నిరసన, ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జనసేన నాయకులకు మరియు జనసైనికులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## విజయనగరం కామాక్షి నగర్ లో బార్ & రెస్టారెంట్ తక్షణమే తొలగించాలి : జనసేన నాయకులు త్యాడ రామకృష్ణ, తుమ్మిలక్ష్మి రాజ్



విజయనగరం ( జనస్వరం ) : విజయ నగరం కామాక్షినగర్ లో తక్షణమే సుప్రియ రెస్టారెంట్&బార్ ను ఎత్తివేయాలని జనసేన పార్టీ నాయకులు, త్యాడ రామకృష్ణారావు జనసేన ఝాన్సీ వీరమహిళ తుమ్మిలక్ష్మీరాజ్ సోమవారం కలక్టరేట్ గ్రీవిన్స్ అధికారి, జిల్లా విపత్తుల అధికారి, మద్యనిషేధం & ఆబ్కారీ ఉపకమీషనర్ జిల్లా కార్యాలయం, పోలీసు వారికి సుమారు వందమంది స్థానిక ప్రజల సంతకాలతో కూడియున్న వినతిపత్రాల్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా త్యాడ రామకృష్ణారావు(బాలు) మాట్లాడుతూ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఎన్నికల హామీగా సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక పూర్తిగా భిన్నంగా ఉందని, మొదట్లో మద్యం ధరలు పెంచుతూ మద్యం షాపులను కుదిస్తూ తీసుకున్న నిర్ణయం కూడా ఈరోజు సవరణల పేరుతో యథాస్థానానికి తెచ్చారని ఆరోపించారు. సవరణల పేరుతో తీసుకున్న నిర్ణయంతో విజయనగరం, కామాక్షి నగర్ 42 వ డివిజన్ లో సుప్రియ రెస్టారెంట్ & బార్ వెలసింది. ఈ బార్ & రెస్టారెంట్ కామాక్షి నగర్ నివాస ప్రాంతాల మధ్యలో ఉన్నందున అక్కడ నివాసం ఉంటున్న వాళ్ళు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే చిన్న చిట్కా పనులపై బయటకు వచ్చే మహిళలపై అక్కడ తాగుబోతులు ఆకృత్యాలు మొదలయ్యాయి. అందువల్ల సుప్రియ రెస్టారెంట్ అండ్ బార్ తక్షణమే అక్కడి నుంచి బార్ ను తొలగించకపోతే భవిష్యత్తు లో జనసేనతో పాటు కలిసివచ్చే రాజకీయ పార్టీలను, ప్రజాసంఘాలను కలుపుకొని వారిమద్దతుతో ప్రత్యక్ష కార్యచరణకు దిగుతామని, ఆ సందర్భంలో జరిగేటువంటి ఎలాంటి లా & ఆర్డర్ ప్రాబ్లం కైనా ప్రభుత్వంమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన మైనార్టీ నాయకులు హుస్సేన్ ఖాన్, లోపింటి కళ్యాణ్ పాల్గొన్నారు.

## పుష్కరకాలువపై నాలుగడుగుల బ్రిడ్జికి బదులుగా పెద్దబ్రిడ్జిని నిర్మించాలి : పాటంశెట్టి సూర్యచంద్ర




జగ్గంపేట ( జనస్వరం ) : జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం నీలాద్రిరావు పేట పుష్కర కాలువపై 17 సంవత్సరాల క్రితం నిరుపయోగంగా నిర్మించిన నాలుగడుగుల బ్రిడ్జికి బదులుగా పెద్ద బ్రిడ్జిని నిర్మించాలని కాలనీ వాసులు జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఒక రోజు నిరసన దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పాటంశెట్టి సూర్యచంద్ర సతీసమేతంగా ముఖ్య అతిథిగా పాల్గొని చేపట్టారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ 17 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ బ్రిడ్జి పై ట్రాక్టర్, అంబులెన్స్, స్కూల్ బస్ కానీ, ఆటో గానీ వెళ్లని నాలుగడుగుల బ్రిడ్జి మాకెందుకని ఎన్నికలు వచ్చినపుడల్లా మీకు బ్రిడ్జి నిర్మిస్తామంటూ ఎన్నికల వాగ్దానాలు ఇవ్వడం, మళ్ళీ ఎన్నికల వరకూ ఈ బ్రిడ్జి గుర్తుకు రాకపోవడం పాలకుల నిర్లక్ష్య ధోరణికి అద్దం పడుతుందన్నారు. గత ఎన్నికల ముందు అధికారంలో ఉన్న టీడీపీ పార్టీ నేతలు బ్రిడ్జి నిర్మిస్తామని శంకుస్థాపన చేశారని, ఇపుడు గెలిచిన అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బ్రిడ్జి నిర్మించి, మంచి నీళ్ళ ట్యాంక్ ఏర్పాటు చేసి డ్రైనేజీలు కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఇక్కడికి పాపాన పోలేదని విమర్శించారు. ఈ బ్రిడ్జి సమస్య ఆరు నెలల్లో పూర్తి చేయకపోతే జనసేన ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు తెలియజేస్తామన్నారు. ఏడాది క్రితం జనసేన ఆధ్వర్యంలో ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకూ పట్టించుకోలేదు అన్నారు.

## శ్వాస సంబధిత వ్యాధితో బాధపడుతున్న చిన్నారి పాపకు JSP Revolution Team తరుపున ఆర్ధిక సాయం




న్యూస్ ( జనస్వరం ) : చిత్తూరు నగరంలో రాజశేఖర్ మరియు హేమప్రియ ల రెండు నెలల పాప శ్వాస సంబంధిత వ్యాధితో ప్రాణాపాయ సమస్యతో పోరాడుతున్న రెండు నెలల పాప దియా ను రక్షించుకోవడానికి వాళ్ళ తల్లిదండ్రులు బాధ పడుతున్న సమయంలో ఈ విషయం తెలిసి JSP Revolution Team జనసైనికులు ద్వారారా. 16,300 ఆర్ధిక సహాయం చేశారు.

## జనసేన ప్రెస్ నోట్స్

### ఎన్ని ఒత్తిళ్ళు, బెదిరింపులు వస్తున్నా ధైర్యంగా నిలబడుతున్నది జనసైనికులే...

( మొదటి పేజీ తరువాయి )

రూపొందించిన యాప్ పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ను పరిశీలించారు. శ్రీ మిరియాల శ్రీనివాస్ యాప్ గురించి వివరించారు.

ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "ప్రతి నియోజకవర్గంలో ఉన్న సమస్యలు నా దృష్టిలో ఉన్నాయి. ప్రతి సమస్యపై నేనే మాట్లాడాలి... ప్రతి ఊరికి నేనే రావాలని ప్రజల్లో ఉంటుంది. అన్ని సందర్భాల్లో సాధ్యం కాదు. రాష్ట్రంలో ప్రతి మూలకు వెళ్ళి సమస్యలను ఎత్తిచూపాను కనుకే ప్రతి సమస్యపై స్పందించాలని ప్రజలు కోరుకుంటారు. కరోనా కష్టకాలంలో ముంబయిలో చిక్కుకుపోయిన వలస కూలీలు, గుజరాత్ తీరంలో, చెన్నై పోర్టుల్లో మత్స్యకారులు ఇరుక్కుపోయినా జనసేన బలమైన గొంతు వినిపించి వారి ఆందోళనలను మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు ప్రభుత్వాలకు తెలిపాము. వెంటనే ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాయి. స్వస్థలాలకు చేరుకున్నారు. త్రికరణశుద్ధిగా పనిచేస్తాం కనుకే జనసేన గళం అంతగా ప్రభావితం చేస్తుంది.

**జనసేన ప్రశ్నిస్తుంటే...**

రాష్ట్ర విభజన సరిగా జరగలేదు. ప్రజలకు అన్యాయం జరగబోతుంది అని దూరదృష్టితో ఆనాడు మాట్లాడాను. 2014లో పార్టీ పెట్టినప్పుడు అప్పుడున్న పరిస్థితులకు తగ్గట్టు ప్రశ్నించడానికి పార్టీ పెట్టానని చెప్పాం. ఆ స్లోగన్ ఆ సమయానికి రైట్. జనసేన ప్రశ్నిస్తుంటే మిగిలిన పార్టీలు అధికారం అనుభవించడానికి పార్టీ పెట్టలేదు. అధికారంలోకి వచ్చి ప్రజల కోసం నిలబడాలన్న బలమైన ఆకాంక్షతోనే పార్టీ పెట్టాను. 2024 కంటే ముందే మనకు ఎన్నికలు రావచ్చు. ఆ దిశగా మనం సన్నద్ధం కావాలి. క్షేత్రస్థాయిలో బలమైన కార్యకర్తలు ఉన్నారని చెప్పుకొనే తెలుగుదేశం పార్టీ ఇవాళ ముందుకు వెళ్లడానికి ఎంతలా ఇబ్బందిపడుతుందో మనం చూస్తున్నాం. ఒక్క జనసైనికులు మాత్రమే ఎన్ని బెదిరింపులు, ఒత్తిళ్లు వచ్చినా ధైర్యంగా కాలర్ ఎత్తి నిలబడుతున్నారు. అలాంటి వారిని క్రియాశీలక సభ్యులుగా తీసుకోండి. అన్ని రాజకీయ పార్టీలు సార్వత్రిక ఎన్నికల తర్వాత కార్యకర్తలను గాలికొదిలేస్తారు. జనసేన మాత్రం అలా ఎన్నటికి చేయదు. వారికి ఇవ్వాల్సిన గౌరవం ఇస్తాం.

**జనసేన ప్రధాన ప్రవంతిలోకి రండి :**

పార్టీలో ఇమడకుండా జనసేన సపోర్టర్స్ అంటూ చిన్న చిన్న ప్లాట్ ఫామ్స్ ఏర్పాటు చేస్తున్నారు. సొంత అజెండాలతో నేనంటే ఇష్టం అంటూ వేరే వేరే ప్లాట్ ఫామ్స్ రూపొందిస్తున్నారు. అలాంటి వాటిని దయచేసి ఎవరూ ప్రోత్సహించకండి. ఎవరికైనా పార్టీ ద్వారానే గుర్తింపు రావాలి. ఎవరొచ్చినా సరే జనసేనకి మద్దతు ఇవ్వాలి. అప్పుడు జనసేన కూడా మీతో నిలుస్తుంది. జనసేన ద్వారా చేస్తానంటే సంతోషంగానీ తమ విభాగాన్ని ప్రత్యేకంగా గుర్తించాలంటే ఎలా.? జనసేన పార్టీ ఉన్నదే ప్రజల కోసం నిలబడడానికి. మంచిపని చేస్తే ప్రోత్సహించండిగానీ వ్యక్తిగత అజెండాతో చేస్తే మాత్రం ప్రోత్సహించకండి. తమిళనాడుకు వెళ్లినా, కర్ణాటక వెళ్లినా తెలంగాణ మారుమూల ప్రాంతానికి వెళ్లినా నన్ను ఇష్టపడే అభిమాన జనం చాలా బలంగా ఉంటారు. కేవలం కొన్ని నియోజకవర్గాలకో, జిల్లాలకో పరిమితం అయిన వ్యక్తిని కాదు నేను. దయచేసి ఈ ఇండివిడ్యువల్ ప్లాట్ ఫామ్స్ నడిపే వ్యక్తులు దీన్ని కూడా దృష్టిలో పెట్టుకొని జనసేన మెయిన్ స్ట్రీమ్ లోకి రండి.

**గద్దాలు పట్టుకొని బతిమలాడను :**

పార్టీలో కొంతమందికే ప్రాధాన్యత ఇస్తున్నామని సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్ మీద ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. ఒక విషయం చెబుతున్నా... నాయకులు నచ్చకపోతే మాకు హేతుబద్ధతతో తెలియచేయండి, మాట్లాడుతాం. అంతేగానీ ఎవరి చిత్తానికి వాళ్ళు పార్టీలో ఉన్న నాయకుల గురించి మాట్లాడేస్తామంటే కుదరదు. అలా మాట్లాడాలి అంటే జనసేన నుంచి బయటకు వెళ్లిపోయి మాట్లాడుకోండి. జనసేనలో ఉంటూ తిడితే మాత్రం ఖచ్చితంగా కుదరదు. ఒక వంద మంది వెళ్లిపోతే బలహీనపడే వ్యక్తిని కాను. వంద మంది వెళ్లిపోతే వెయ్యి మందిని తీసుకువస్తాం. గద్దాలు పుచ్చుకుని బతిమలాడటం ఉండదు. రాజకీయాలు నాకేం సరదా కాదు. రాజకీయాలు నాకు బాధ్యత. ప్రతి ఒక్కరు ఇదే స్ఫూర్తిని తీసుకువెళ్లండి. జనసేన పార్టీకి బలమైన యువత బలం ఉంది. వారి మనోభావాలు గాయపర్చవద్దు. నేను ఒక్కడి బలాన్ని నమ్మను ఉమ్మడి బలాన్ని నమ్ముతాను. నేను ఒక్కడినే చేయాలని అనుకోను. సమష్టి కృషితోనే అది సాధ్యం. ప్రతి నియోజకవర్గంలో స్థానికంగా ఉన్న నాయకుల్ని కలుపుకొని వెళ్లండి.

రెండు వారాల్లో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశం నిర్వహిస్తాం. రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న మద్యం, ఇసుక పాలసీలు, మరికొన్ని ముఖ్య సమస్యలపై సుదీర్ఘమైన చర్చ జరగాలి. భవిష్యత్తులో మన కార్యచరణ ఎలా ఉండాలి.... ప్రతి నియోజకవర్గంలో ఎలా ముందుకు వెళ్లాలనే అంశంపై చర్చిస్తాం. దేశంలో ఏ పార్టీ ఇవ్వనంతగా క్రియాశీలక సభ్యులకు రూ. 5 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాం. ఈ ప్రక్రియ చేపట్టిన ఆడిటర్ శ్రీ ఎ.వి.రత్నం గారికి ధన్యవాదాలు. క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమాన్ని మీరంతా బాధ్యతగా ముందుకు తీసుకువెళ్ళండి" అని అన్నారు.

**త్వరలో శిక్షణ తరగతులు: శ్రీ నాదెండ్ల మనోహర్ గారు**

పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ "క్రియాశీలక సభ్యత్వాన్ని ప్రతి నియోజకవర్గ ఇంచార్జ్ బాధ్యతగా చేపట్టాలి. మంచి టీమ్ ని తయారు చేసుకోవాలి. వారే భవిష్యత్తులో మీకు అండగా ఉంటారు. వారిని రాజకీయంగా బలమైన శక్తిగా నిలపడానికి శ్రీ పవన్ కళ్యాణ్ గారి సూచనల మేరకు పార్టీ తరపున శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తున్నాం. క్రియాశీలక సభ్యత్వ నమోదు 5 నియోజకవర్గాల్లో పైలెట్ ప్రాజెక్ట్ విజయవంతంగా జరిగింది. 175 నియోజకవర్గాల్లో ఒకటేసారి చేయగలిగే సత్తా ఉన్నా కోవిడ్ పరిస్థితుల నేపథ్యంలో జనసైనికులకు ఇబ్బంది కలగకుండా దశలవారీగా ముందుకు తీసుకువెళ్దామని శ్రీ పవన్ కళ్యాణ్ గారు సూచించారు.

**గ్రామ వాలంటీర్ల ద్వారా బెదిరింపులకు దిగారు**

పార్టీ సభ్యత్వం తీసుకొంటే ప్రభుత్వ పథకాలు ఆపేస్తామని వాలంటీర్ వ్యవస్థ ద్వారా బెదిరింపులకు దిగారు. ఇలాంటి ఒత్తిళ్లను, దాడులను తట్టుకుని శ్రీ పవన్ కళ్యాణ్ గారి మీద విశ్వాసంతో ఇంత మంది సభ్యత్వం తీసుకున్నారు. రాజధాని ప్రాంతం మంగళగిరి, నెల్లూరు రూరల్, అనంతపురం నియోజకవర్గాల్లో సైతం ఊహించిన దానికంటే ఎక్కువ సభ్యత్వాలు వచ్చాయి. నియోజకవర్గానికి 500 నుంచి వెయ్యి మంది క్రియాశీలక సభ్యులను తయారు చేసుకోగలిగితే వారంతా సైనికులుగా మారి పార్టీకి కుటుంబ సభ్యులుగా పోటీ చేసే అభ్యర్థులకు అండగా ఉంటారని భావిస్తున్నాం" అన్నారు. ఈ సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శులు శ్రీ టి.శివశంకర్ గారు, శ్రీ సత్య బొలిశెట్టి గారు పాల్గొన్నారు.

## పోలవరం నిర్మాణాన్ని పాలకులు ఇష్టారాజ్యంగా మార్చేశారు...

రాష్ట్ర విభజన అడ్డగోలుగాచేసిన పర్యవసానాన్ని ఇప్పుడు మనం అనుభవిస్తున్నామని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. కనీసం రాజధాని పెట్టుకుందామన్నా లుకలుకలుగా పరిస్థితి తయారయ్యిందన్నారు. పోలవరం ప్రాజెక్టు విభజన చట్టంలో పేర్కొన్నది కాబట్టి బాధ్యత అని అన్నారు. ప్రాజెక్టు మొత్తం కేంద్రమే నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుని ఉంటే బాధ్యత మొత్తం కేంద్రం మీదే ఉండేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొంత భాగం తీసుకుందనీ, ప్రాజెక్టు నిర్మాణాన్ని కన్వీనియంట్ గా ఇష్టారాజ్యంగా మార్చేశారని అభిప్రాయపడ్డారు. మంగళగిరి పార్టీ కార్యాలయంలో మంగళవారం ఉభయగోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల ముఖ్య నాయకులతో సమావేశం అయ్యారు. సుదీర్ఘంగా సాగిన సమీక్షా సమావేశంలో జిల్లాల్లో స్థానిక సమస్యలను పార్టీ నాయకులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "పోలవరం ప్రాజెక్టు మీద స్పందించాలి అంటే నా ఒక్కడి ఆలోచన సరిపోదు. అందరితో మాట్లాడాలి... ఇరిగేషన్ రంగ నిపుణులు, సీనియర్ జర్నలిస్టులతో కూర్చుని విస్తృత స్థాయి సమావేశం జరగాలి. బలంగా ఓ నిర్ణయం తీసుకున్న తర్వాత పార్టీ స్టాండ్ ఇది అని కేంద్రానికి నివేదిక ఇవ్వాలి. నేను వ్యక్తిగా మాత్రమే ఎమోషనల్ గా ఉంటానని, రాజకీయంగా మాత్రం ఎమోషనల్ గా ఉండను. ఎందుకంటే నేను ఒక నిర్ణయం తీసుకుంటే మాట వెనక్కి తీసుకోలేను.


**ప్రజల మద్దతుతోనే పోరాటానికి బలం :**

రాష్ట్ర ప్రభుత్వం అమరావతి కాదు మూడు రాజధానులు అని ప్రకటించినప్పుడు అందరితో మాట్లాడి, సమావేశాలు నిర్వహించి అభిప్రాయం తీసుకున్న తర్వాతే నిర్ణయం తీసుకున్నాం. పోలవరం వ్యవహారం గురించి మాట్లాడాలంటే కేంద్ర ప్రభుత్వాన్ని కూడా దృష్టిలో పెట్టుకుని మాట్లాడాలి. తీరా రాష్ట్ర ప్రభుత్వం తప్పులు చేసిందని కేంద్రం అంటే నా దగ్గర సమాధానం లేకపోతే ఎలా? దీనిపై విస్తృత స్థాయిలో సమావేశాలు జరగాలి. ఏం తప్పులు జరిగాయో తెలుసుకోవాలి. ఆ తర్వాతే వ్యవహారాన్ని కేంద్రం దృష్టికి తీసుకువెళ్తాం. తీసుకువెళ్లబోయే ముందు ఖచ్చితంగా బాధ్యతగా చేద్దాం.

పోలవరం పర్యటనలో ఖమ్మం వరకు వెళ్లి ముంపు ప్రాంతాలను పరిశీలించాం. పునరావాసం ఎవరికీ అందలేదు. నిధుల్లో ఎక్కువ భాగం పునరావాసానికి వెళ్తుంది. గిరిజనుల జీవితాలు ఛిద్రం అయిపోయాయి. అయితే ప్రజల నుంచి కూడా మద్దతు వచ్చినప్పుడే పోరాటానికి బలం వస్తుంది. ఒక మాట మాట్లాడితే మిగిలిన వారిలా నేను తప్పించుకుని పారిపోలేను. ఎంత వరకు పోరాటం చేయగలను, ఎంత వరకు నిలబడగలను అనే అంశాలను పరిశీలించి మాట్లాడతాను. కేవలం ఉద్యమ స్థాయిలో మాట్లాడితే సరిపోదు. నాలో ఉద్యమ స్ఫూర్తి లేకపోతే నేను పార్టీ పెట్టను. సమాజమూలాల్లో మార్పు రావాలి అన్నదే నా లక్ష్యం. దాని కోసం పుట్టిన తపన నాది. నేను ఏదైనా చేస్తే వ్యవస్థాగతంగా మార్పులు జరగాలి. అందుకే చాలా బాధ్యతగా మాట్లాడతాను. ప్రతి విషయం మీద మాట్లాడడం మొదలుపెడితే దాని తీవ్రత పోతుంది. అమరావతి గురించి కూడా మొదటి రోజే నా స్పందన చెప్పలేదు. కాకినాడలో వైసీపీ ఎమ్మెల్యే నా గురించి మాట్లాడి, మన కార్యకర్తల మీద దాడి చేసినప్పుడు విషయం తెలిసిన మరుసటి రోజే అక్కడికి వెళ్లాను. నా స్పందన పరిస్థితి తీవ్రత ఆధారంగా ఉంటుంది. ప్రతి జిల్లాకి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించుకుని చర్చించి సమస్యలపై ముందుకు వెళ్దాం.

**కార్యకర్తల క్షేమం గురించి ఆలోచిస్తా :**

క్రియాశీలక సభ్యత్వం విషయానికి వస్తే – త్వరలో మొదలయ్యే సెకండ్ ఫేజ్ కార్యక్రమంలో రాజోలు స్ఫూర్తితో ముందుకు వెళ్లండి. అక్కడ గెలిచిన ఎమ్మెల్యే లేకపోయినా స్థానికంగా ఉన్న నాయకులంతా పని చేశారు. 500 వస్తే ఎక్కువ అనుకుంటే సంఖ్య దాదాపు 2 వేలు చేశారు. లెక్కలు వేయకుండా బూత్ స్థాయికి వెళ్లి పని చేయండి. సమీకరణాల విషయంలో ముందుగా ఎలాంటి పరిమితులు విధించవద్దు. స్వచ్ఛందంగా వచ్చిన వారిని ముందు రానివ్వండి. తర్వాత ఫోకస్ పెట్టి పనిచేద్దాం. తొలి విడత 5 నియోజకవర్గాల్లో విజయవంతంగా



## జనసైనిక్ పంచ్

**శ్రీనివాస్ కుసుమపూడి ( రాష్ట్ర అధికార ప్రతినిధి )**

» పథకాలు, వరాలు సంగతి అటుంచితే... వరదల తర్వాత నగరంలో 'అక్రమ కట్టడాలు కూల్చివేస్తాం' అన్నారు. ఆ కార్యక్రమం ఎంతవరకూ వచ్చింది దొర గారూ???

» స్థానిక ఎన్నికలకి కరోనా అడ్డంకి అంటున్నారే... మరి అధికార పార్టీ నేతలు ఇలా వందలాది మందితో ర్యాలీలు చేస్తుంటే కరోనా వ్యాపించదంటారా? వారికి కరోనా నిబంధనలు వర్తించవంటారా???

జరిగింది. 2014లో క్రియాశీలక సభ్యత్వం పెట్టలేదు. ఉత్సాహంతో ఉరకలు వేసే వారు వస్తున్నప్పుడు వారిని ఆపదలుచుకోలేదు. ఒక అనుభవం తర్వాత ఎవ్వరు నిలబడతారు, ఎవ్వరు నిలబడలేరు అనేది గుర్తించాం. సాధారణ సభ్యత్వాన్ని ఆపం. పదవుల కంటే సమస్యల మీద పోరాడాలి అనుకునే వారికి సభ్యత్వం ఇవ్వాలి. ఎన్నికల్లో పరాజయం తర్వాత కోవిడ్ మహమ్మారి వచ్చేంత వరకు నిరంతరం పని చేసుకుంటూ ముందుకు వెళ్లాం. ఎక్కడా ఆగింది లేదు. పంచాయితీ ఎన్నికలు వచ్చే వరకు పని చేసుకుంటూనే వెళ్లాం. కోవిడ్ తో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కుదేలయిపోయిన పరిస్థితుల్లో మనకు తెలిసిన పెద్ద పెద్ద వ్యక్తులు చనిపోయిన పరిస్థితుల్లో ఓ పార్టీని నడిపే వ్యక్తిగా నాకు బాధ్యత ఉంది. నన్ను నమ్మి భావోద్వేగంతో యువకులు వచ్చేస్తారు. వారి జీవితాలను పార్టీ కార్యక్రమాలకు పణంగా పెట్టలేను. వారి ప్రాణాలకు ఏదైనా ప్రమాదం జరిగితే నేను బాధ్యత వహించాల్సి ఉంటుంది. గెలుపు కంటే మనకోసం పని చేసే వారు జెండా మోసే వారి ప్రాణాలు కాపాడుకోవడం ముఖ్యంగా భావిస్తాను. జెండా మోసిన వాళ్లు బాగుండాలి. వారి క్షేమం తర్వాతే పార్టీ గురించి ఆలోచిస్తాను. పార్టీ నాయకులు చెప్పిన ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా విన్నాను. వాటిని ముందుకు తీసుకువెళ్లడం ఎలా అనే అంశాలు రాసుకున్నాను. ప్రతి సలహా, సూచనను ముందు తీసుకువెళ్తాం" అని అన్నారు.

### క్షేత్ర స్థాయిలో ప్రజల పక్షాన నిలవండి: శ్రీ నాదెండ్ల మనోహర్ గారు :

అంతకు ముందు పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ "క్షేత్ర స్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఓ రాజకీయ పార్టీగా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. అందులో భాగంగానే ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులతో పాటు ఎన్నికల అనంతరం కొందరికి చిత్తశుద్ధితో పని చేస్తారన్న నమ్మకంతో శ్రీ పవన్ కళ్యాణ్ గారు మీకు బాధ్యతలు అప్పగించారు. నాయకులు కూడా ఆ బాధ్యతలను అద్భుతంగా ముందుకు తీసుకువెళ్తున్నారు. ఇప్పుడు పార్టీ తరపున ఇంతకు ముందు ఏ రాజకీయ పార్టీ చేపట్టని రీతిలో క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రక్రియ చేపట్టాం. అందులో భాగంగా రూ. 5 లక్షల రూపాయిల ఇన్సురెన్స్ పథకాన్ని అధ్యక్షుల వారు ప్రారంభించారు. అధికారంలో ఉన్న పార్టీలు సైతం రెండు లక్షల రూపాయలు మాత్రమే ఇచ్చారు. ఇన్సురెన్స్ తో పాటు మెడికల్ ఇన్సురెన్స్ సైతం అందే ఏర్పాటు చేయమని శ్రీ పవన్ కళ్యాణ్ గారు సూచించారు. అది కూడా చేర్చాం. ప్రతి ఒక్క జనసైనికుడు కూడా క్రియాశీలక సభ్యత్వం వినియోగించుకొని పార్టీకి సహకరించండి. ఇది ప్రపంచ వ్యాప్తంగా వర్తిస్తుంది. ఇతర దేశాల్లో ఉన్న ఎన్.ఆర్.ఐ. జనసైనికులు పార్టీ బలోపేతం కోసం ఎనలేని కృషి చేస్తున్నారు. అటువంటి వారు కూడా ఈ కార్యక్రమంలో పాలు పంచుకోవాలన్న ఉద్దేశంతో ప్రపంచ వ్యాప్తంగా ఇది వర్తింపచేయాలన్న ఉద్దేశంతో నిర్ణయం తీసుకున్నాం. మీ అందరి సహకారంలో ప్రతి జిల్లాలో ఒక లీగల్ సెల్ ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. ఇటువంటి ప్రభుత్వ పని తీరుని మనం ఎప్పుడూ చూడలేదు. రాజకీయాల కక్షలతో వేధిస్తున్నారు. ప్రభుత్వ పథకాలు సైతం ప్రజలకు వర్తింప చేసే విషయంలో వాలంటీర్ వ్యవస్థ సాయంతో ప్రజల్ని ఇబ్బంది పెట్టడం చేస్తున్నారు. అదే సమయంలో మన జనసైనికుల్ని ప్రతి సందర్భంలో ఇబ్బందులు పెడుతున్నారు. ఈ పరిస్థితుల్ని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి అన్ని ప్రాంతాల్లో లీగల్ సెల్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇన్సురెన్స్ పాలసీల కోసం సేవాభావంతో పని చేసే అడ్వకేట్లు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేశారు. జనసైనికులకు ఎక్కడ ఏ ఇబ్బంది కలిగినా స్పందించే విధంగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశాం. ఈ కార్యక్రమం నిరంతర ప్రక్రియలా జరుగుతూ ఉండాలి. క్షేత్ర స్థాయిలో ప్రజల పక్షాన నిలబడితేనే మీకు గౌరవం దక్కుతుంది. కోవిడ్ 19 తర్వాత ఎవరినీ ఇబ్బంది పెట్టరాదన్న ఉద్దేశంతో పార్టీ తరపున కార్యక్రమాలు వ్యవహారంలో జాగ్రత్తలు తీసుకోవాలని శ్రీ పవన్ కళ్యాణ్ గారు భావించారు. క్షేత్ర స్థాయిలో అవసరం అయిన సందర్భాల్లో జనసైనికులు విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపట్టారు. కూరగాయలు దగ్గర నుంచి మాస్కులు, శానిటైజర్లు పంచారు. తూర్పు గోదావరి జిల్లాలో రహదారులు కూడా జనసైనికులు నిర్మించేందుకు సిద్ధమైతే ప్రభుత్వం అడ్డుకొని కేసులు పెట్టింది. దయచేసి మీ స్థాయిలో ఉన్న సమస్యలపై మీరు స్పందించండి. జిల్లా స్థాయిలో సమస్యలపై నాయకులు మమేకమవ్వండి.

క్రియాశీలక సభ్యత్వాల విషయానికి వస్తే రాజోలు నియోజకవర్గంలో 1880 సభ్యత్వాలు చేశారు. ఎమ్మెల్యే వెళ్లిపోయినా, అధికార పార్టీ భయభ్రాంతులకు గురిచేసినా, ఇబ్బందులు పెట్టినా చక్కగా కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లారు. మీరు కూడా మీ నియోజకవర్గాల్లో నాయకత్వాన్ని పెంచండి. వారికి బాధ్యతలు అప్పగించండి. రాబోయే రోజుల్లో క్రియాశీలక సభ్యత్వాలు తీసుకున్న వారందరికీ పదవులు ఇవ్వడానికి ప్రయత్నాలు చేద్దాం. మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో నాయకత్వాన్ని పెంచుకుంటూ వెళ్దాం. మనకి జిల్లా స్థాయిలో మంచి నాయకత్వం ఉంది. అయితే పార్టీ కార్యక్రమాలు చేసేప్పుడు అందర్నీ పిలవాలి. అది తూర్పు గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో పాటిస్తున్నారు.

పోలవరం వ్యవహారంలో కూడా పార్టీ స్టాండ్ చాలా స్పష్టంగా ఉంది. విభజన సమయంలో దీన్ని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించారు. ఆ ప్రకారం నిర్వాసితులకు న్యాయం చేయాలి. పోలవరం మాత్రం పూర్తవ్వాలి. ఏ పార్టీ అధికారంలో ఉన్నా పోలవరం పూర్తి అవ్వాలి. పార్టీలకు అతీతంగా పోరాడాలని అప్పట్లోనే శ్రీ పవన్ కళ్యాణ్ గారు చెప్పారు. కేవలం వాట్సప్ , ఫేస్ బుక్ లతో నాయకత్వం పెంచుకోలేం.. డోర్ టూ డోర్ పార్టీ బలోపేతానికి ఓటర్ కన్నా క్యాడర్ ముఖ్యం. క్యాడర్ ను దగ్గరకు తీసుకున్న తర్వాత ఓటర్ దగ్గరకు వెళ్తాం బైపాస్ చేసుకుని వెళ్తే మీరే నాయకులుగా నష్టపోతారు.. రానున్న రోజుల్లో పార్టీని బలోపేతం చేయడం కోసం అంతా సమయం కేటాయించండి" అన్నారు శ్రీ నాదెండ్ల మనోహర్ గారు.

## విస్తృత ప్రజా ప్రయోజనాల దృష్ట్యా పోటీ నుంచి ఉపసంహరణ - శ్రీ పవన్ కళ్యాణ్ గారు...



న్యూస్ ( జనస్వరం ) : విశ్వనగరంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ లో రక్షణగా నిలిచే వ్యవస్థ ఉండాలంటే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ (జి.హెచ్.ఎం.సి.) ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలవాలి... అందుకు జనసేన పార్టీ మద్దతుగా నిలుస్తుంది అని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రకటించారు. హైదరాబాద్ నగరం, తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి విస్తృత ప్రజా ప్రయోజనాల దృష్ట్యా జి.హెచ్.ఎం.సి. ఎన్నికల పోటీ నుంచి అభ్యర్థులను ఉపసంహరించుకొంటున్నట్లు తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం హైదరాబాద్ లో శ్రీ పవన్ కళ్యాణ్ గారు, పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారితో కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి గారు, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డా.కె.లక్ష్మణ్ గారు సమావేశమై జి.హెచ్.ఎం.సి. ఎన్నికల్లో కలిసి పని చేయడంపై చర్చించారు. శ్రీ నాదెండ్ల మనోహర్ గారి ఇంట్లో రెండు గంటలసేపు ఈ చర్చలు సాగాయి. శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "విశ్వ నగరంగా హైదరాబాద్ ఎదుగుతున్న క్రమంలో పటిష్టమైన నాయకత్వం చాలా అవసరం. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సదుపాయాలు హైదరాబాద్ నగర ప్రజలకు అందాలి. విశాల దృక్పథం కలిగిన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం నగర అభివృద్ధిలో ఎంతో అండగా ఉంటుంది. కరోనా కష్ట కాలంలోనే భారీ వరదలు వచ్చాయి. నగర ప్రజలు ఎంతగానో ఇబ్బందులు పాలయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ఎలా విఫలమయ్యిందో ప్రజలు చూశారు. బిహార్ ఎన్నికలలోను, దుబ్బాక ఉప ఎన్నికల్లోనూ వచ్చిన ఫలితాలను చూస్తే మోడీ గారి నాయకత్వాన్ని ప్రజలు ఎంతగా విశ్వసిస్తున్నారో తెలుస్తుంది.

జి.హెచ్.ఎం.సి. ఎన్నికలకు సంబంధించి జనసేన, బీజేపీలు కలిసి చర్చించుకోవాలని భావించాయి. ఇంతలోనే షెడ్యూల్ వచ్చింది. ఇరు పార్టీల మధ్య పోటీ విషయంలో కొంత మేరకు గందరగోళం నెలకొంది. అయితే హైదరాబాద్ నగరంతోపాటు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి విస్తృత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకున్నాం. డా.లక్ష్మణ్ గారు, కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి శ్రీ కిషన్ రెడ్డి గార్లతో ఎప్పటి నుంచో పరిచయం ఉంది. వారిద్దరితో విస్తృత చర్చలు సాగించాం. విశాల ప్రజా ప్రయోజనాలను కాంక్షిస్తూ జి.హెచ్.ఎం.సి. ఎన్నికల వరకూ ఆగాలని నిర్ణయించాం. భవిష్యత్తులోనూ కలిసి పని చేస్తాం.

2008 నుంచి నాతో కలసి పనిచేసిన క్యాడర్ ఉంది. అలాగే 2014 ఎన్నికల సమయంలోను, 2019 ఎన్నికల్లోనూ పార్టీ వెంట ఉన్న క్యాడర్ ఉంది. వారు జి.హెచ్.ఎం.సి. ఎన్నికల్లో పోటీ చేయాలని భావించారు. వారు కొంత మేరకు నిరుత్సాహానికి లోనవుతారు. అయితే విస్తృత ఆలోచనతో తీసుకున్న నిర్ణయం ఇది. విభజన రాజకీయాలు ఉండకూడదు. నగర ప్రజల శ్రేయస్సు, వారి రక్షణను దృష్టిలో ఉంచుకొని పటిష్టమైన నాయకత్వం రావాలని కోరుకున్నాం. మతాలూ, ప్రాంతీయ విభజనలు ఆస్కారం లేని విధంగా ఆ వ్యవస్థ ఉండాలి. ఆ క్రమంలోనే జి.హెచ్.ఎం.సి. మేయర్ గా బీజేపీ అభ్యర్థిని గెలిపించేలా జనసేన పార్టీ మద్దతు తెలుపుతుంది. ఒక్క ఓటు కూడా బయటకు పోకూడదు. ఇప్పటికే నామినేషన్ వేసిన అభ్యర్థులను ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను. డా.లక్ష్మణ్ గారు ప్రచార కమిటీ బాధ్యతలు చూస్తున్నారు. శ్రీ కిషన్ రెడ్డి గారికి ఎన్నో బాధ్యతలు ఉన్నా ఈ ఎన్నికలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ ఎన్నికల ప్రక్రియలో ఇరుపార్టీలు కలిసి పనిచేయడంపై సమన్వయంతో ముందుకు వెళ్తాం. మీరంతా మద్దతు తెలపండి. నేను ప్రచారంలో పాల్గొంటాను" అన్నారు.

పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ "జి.హెచ్.ఎం.సి. ఎన్నికల అంశంపై బీజేపీ కేంద్ర నాయకత్వం గత రెండు రోజులుగా చర్చిస్తోంది. అందుకు వారికి కృతజ్ఞతలు. సీనియర్ నాయకులూ డా.లక్ష్మణ్ గారు, మిత్రులు శ్రీ కిషన్ రెడ్డి గారు ఈ అంశంపై ప్రత్యేక దృష్టిపెట్టారు. భవిష్యత్ లో రెండు పార్టీలు కలిసి పని చేయడం గురించి ఒక కార్యాచరణ రూపొందిస్తాం.సమన్వయ కమిటీని ఏర్పాటు చేసి ఒక రోడ్ మ్యాప్ ను తయారు చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించాం. రాబోయే రోజుల్లో కలిసి పని చేసుకుందాం. భవిష్యత్తులోనూ ప్రజలకు మంచి నాయకత్వం, పాలన అందించే దిశగా ముందుకు వెళదాం" అన్నారు.

బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డా.కె.లక్ష్మణ్ గారు మాట్లాడుతూ "శ్రీ నరేంద్ర మోడీ గారి నాయకత్వాన్ని ప్రజలు ఎంతగా విశ్వసిస్తున్నారో బిహార్ ఎన్నికలు, దుబ్బాక ఉప

ఉప ఎన్నికల ఫలితాల ద్వారా తెలిసింది. జి.హెచ్.ఎం.సి. ఎన్నికలలో జనసేన మద్దతు కోసం బీజేపీ తెలంగాణ శాఖ వైపు నుంచి కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి శ్రీ కిషన్ రెడ్డి గారితో కలిసి జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్ గారితోను, పార్టీ పి.ఎ.సి. ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారితో ప్రత్యేకంగా చర్చించాం. ఎన్నికల్లో మద్దతుగా నిలిచి ఈ ప్రక్రియలో భాగం కావాలని కోరాం. ఈ నగరం ఇంకా ఎంతో అభివృద్ధి చెందాలి. ప్రపంచ స్థాయి అభివృద్ధి శ్రీ మోడీ గారి నాయకత్వంలోని బీజేపీ ద్వారానే సాధ్యం. ఈ విషయాన్ని శ్రీ పవన్ కల్యాణ్ గారు కూడా విశ్వసిస్తున్నారు. మాకు మద్దతుగా నిలుస్తామని ఎంతో సహృదయంతో, పెద్ద మనసుతో స్పందించారు. వారికి మా కృతజ్ఞతలు. నిర్ణీత కాల వ్యవధి కంటే ముందుగానే ఎన్నికలు వచ్చాయి. ఇక్కడ జనసేన క్యాడర్ ఉంది. రాజకీయంగా, సేవా కార్యక్రమాలతో ప్రజల్లో ఉన్నారు. ఎన్నికలకు తక్కువ కాలవ్యవధి ఉండటంతో రెండు పార్టీలు కలిసి పోటీ చేయలేని పరిస్థితి వచ్చింది. బీజేపీ గెలుపు కోసం జనసేన, జనసేన కార్యకర్తల మద్దతు అవసరం.. ప్రత్యేకంగా శ్రీ పవన్ కల్యాణ్ గారి ప్రచారం అవసరం. రాష్ట్ర నాయకత్వం, మేము ఆలోచన చేసాం. వారిని కలిసి విజ్ఞప్తి చేసాం. కరోనా కష్ట కాలంలో, వరదల సమయంలో శ్రీ పవన్ కల్యాణ్ గారు, వారి కార్యకర్తలు ఎంతో స్వచ్ఛందంగా సేవలు అందించారు. వారికి ప్రత్యేకంగా రాష్ట్ర పార్టీ వైపు నుంచి, మా వైపు నుంచి ధన్యవాదాలు తెలుపుతున్నాను” అన్నారు. శ్రీ కిషన్ రెడ్డి గారు మాట్లాడుతూ “జీహెచ్ఎంసి ఎన్నికల్లో కలిసి పని చేసేందుకు సమావేశం అయ్యాం. బీజేపీకి పూర్తి మద్దతు ఇవ్వాలని కోరాం. వారు సానుకూలంగా అంగీకరించినందుకు ధన్యవాదాలు” అన్నారు.

## జగన్మోహన్ రెడ్డి గారి పాలనలో జనం పాట్లు వర్ణనాతీతం




న్యూస్ ( జనస్వరం ) : ఏడాదిన్నర కాలంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల కారణంగా ప్రజలు అనేక అగచాట్లు పాలవుతున్నారు అని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు అన్నారు. ఈ ప్రభుత్వ వైఫల్యాలను క్షేత్ర స్థాయిలో ప్రజలకు తెలియజేస్తామని చెప్పారు. పార్టీ కోసం నిస్వార్థంగా కష్టపడే కార్యకర్తలకు క్రియాశీలక సభ్యత్వం మంచి వేదికగా మారుతుందని తెలిపారు. అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి పిలుపు మేరకు రాజకీయాల్లో మార్పు కోసం దృఢ సంకల్పంతో రేయింబవళ్లు పని చేస్తున్న కార్యకర్తలకు ఇది సువర్ణావకాశమని అన్నారు. రెండో విడత జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బుధవారం ఉదయం విజయవాడ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని భవానీపురం సితార సెంటర్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలకు క్రియాశీలక సభ్యత్వాన్ని అందించారు. అనంతరం శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ...“క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఐదు నియోజకవర్గాల్లో ప్రారంభించి విజయవంతంగా పూర్తి చేశాం. ఆ ప్రాంతాల్లో వచ్చిన అనుభవంతో రాష్ట్రవ్యాప్తంగా మరో 32 నియోజకవర్గాల్లో ప్రారంభించాం. ముందుగా 175 నియోజకవర్గాల్లో కార్యక్రమాన్ని ప్రారంభించాలని అనుకున్నాం కానీ కరోనా విజృంభించడంతో విడతల వారిగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆదేశించారు. దానికి అనుగుణంగా రెండో విడతలో 32 నియోజకవర్గాలను సెలక్ట్ చేశాం. రెండో విడత సోమవారం నుంచి మొదలై 15 రోజుల పాటు జరుగుతుంది. నాయకత్వం లేని రాజోలు వంటి చోట ఇబ్బందులను అధిగమించి దాదాపు 1800కి పైగా సభ్యత్వాలను జనసైనికులు నమోదు చేయగలిగారు. మొదట విడతలో ఊహించిన దానికంటే అద్భుతమైన స్పందన వచ్చింది. భారతీయ జనతా పార్టీతో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జెండా ఎగరేసే విధంగా భవిష్యత్తు కార్యాచరణ ఉంటుంది. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను క్షేత్రస్థాయికి రెండు పార్టీలు కలిసి తీసుకెళ్లేలా కార్యక్రమాలు రూపొందిస్తున్నాం. అంతకుముందు లక్షల్లో క్రియాశీలక సభ్యత్వాలు చేసి రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడేలా ఒక టీమ్ ను తయారు చేస్తున్నాం. అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి కోరిక మేరకు గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి నుంచి యువత, మహిళలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాం. రాష్ట్రంలో స్థానిక సంస్థలకు నిబంధనల ప్రకారం ఎన్నికలను నిర్వహించాల్సింది. కోవిడ్ పరిస్థితుల కారణంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ నిబంధనలను అనుసరించి ఎన్నికలకు సంబంధించిన కార్యకలాపాలు సాగించాలి. బిహార్ రాష్ట్రంలో అనుసరించిన ఎన్నికల నిర్వహణ విధానాన్ని పరిశీలించి ఆ రీతిలో మన రాష్ట్రంలో కూడా పంచాయతీ మున్సిపాలిటీ ఎన్నికలు నిర్వహించవచ్చు. నిర్దిష్ట కాల పరిమితి కనుగుణంగా స్థానిక సంస్థలకు ఎన్నికలు చేపట్టాలి. వివిధ ప్రభుత్వ పథకాలను క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందించేందుకు స్థానిక సంస్థల బలోపేతం చాలా అవసరం. నియోజకవర్గాల్లో చేయాల్సిన కార్యక్రమాల వివరాలు ఎప్పటికప్పుడు తెలియజేస్తాం. భారతదేశంలో ఏ పార్టీ చేయని విధంగా రూ. 5 లక్షలు ఇన్సురెన్స్ పాలసీ తీసుకొచ్చాం. ఈ పాలసీ కష్టపడే ప్రతి జనసైనికుడికి ఉపయోగపడుతుంది. ప్రతిఒక్కనాయకుడుదీనిని బాధ్యతగా భావించి విజయ వంతంచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ పోతిన వెంకట మహేష్, సెంట్రల్ ఆంధ్ర సంయుక్త కమిటీ సభ్యులు శ్రీ అమ్మిశెట్టి వాసు, వీర మహిళ శ్రీమతి రావి సౌజన్య, పార్టీ నాయకులు శ్రీ ఠాగూర్ అజయ్ వర్మ, శ్రీ సోడిశెట్టి కృష్ణ ప్రసాద్, శ్రీ బొలిశెట్టి వంశీ, శ్రీ ఆకుల కిరణ్ కుమార్, శ్రీ శనివారపు శివ, శ్రీ బొమ్ము రాంబాబు, శ్రీ మల్లెపు సురేష్, శ్రీ తిరుపతి సురేష్, వివిధ డివిజన్ల కార్పోరేటర్ అభ్యర్థులు పాల్గొన్నారు. చరిత్రలో ఏ పార్టీ చేయలేదు కార్యకర్తలను జనసేన పార్టీ కంటికిరెప్పలా కాపాడుకుంటుంది. క్రియాశీలక సభ్యులుగా చేరిన వారికి మంగళగిరి పార్టీ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తాం. అదే విధంగా కమ్యునికేషన్ స్కిల్స్ పెంచేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహించి విజయవంతం చేస్తాం.

## సామాజిక సేవలో జనసైనికులు ముందుంటాం, మైదానంలో మొక్కల తొలగింపు : జనసేన నాయకులు రాహుల్ సాగర్



ఎమ్మిగనూరు ( జనస్వరం ) : సామాజిక సేవా చేయుటకు జనసేన కార్యకర్తలు ఎప్పుడు ముందుంటారని ఎమ్మిగనూరు అధికార ప్రతినిధి రాహుల్ సాగర్, నియోజకవర్గ మీడియా ఇంచార్జి గానిగ బాషా తెలిపారు. గోనెగండ్ల జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో పెరిగిన పిచ్చి మొక్కలను శుక్రవారం రోజు జనసేనపార్టీ మండల నాయకులు, జాని, ఖాసీం, హరికృష్ణ, షఫీ ఆధ్వర్యంలో ట్రాక్టర్ ద్వారా తొలగించారు. ఈ సంధర్భంగా నాయకులు రాహుల్ సాగర్ మాట్లాడుతూ బడి గుడి రెండు ఒక్కటేనని దేవాలయాలతో సమానంగా పాఠశాలలను చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై వుందని అన్నారు. సర్వ మతాల విద్యార్థులు ఐక్యతను చాటేలా విద్యను అభ్యసిస్తూ శాశ్వత స్నేహాలను జీవితకాలాల పాటు కొనసాగించేలా చేసే శక్తి బడికి మాత్రమే వుందని అలాంటి పాఠశాలలకు సేవా చేసే అవకాశాలు కల్పించుకొనే ప్రయత్నాలు చేయాలని ఎందరినో గొప్పవారిని చేసి పంపుతున్న పాఠశాలలను విస్మరించడం భావ్యం కాదని అన్నారు. నియోజకవర్గ మీడియా ఇంచార్జి గానిగ బాషా మాట్లాడుతూ పాఠశాలలో ప్రస్తుతం జరుగుతున్న నాడు నేడు పనులలో భాగంగా అధికారులు నూతనంగా నిర్మిస్తున్న భవనాలకు క్రీడామైదానం విడిచి నిర్మాణాలు జరిగేలా కృషిచేయాలని తెలిపారు. గతంలో నిర్మించిన పాత భవనాలకు ఎటువంటి ముందస్తు జాగ్రత్తలు లేకుండా ఇష్ట రాజ్యాంగ నిర్మాణాలు చేశారని ప్రస్తుతం క్రొత్తగా నిర్మించే భవనాలకు స్థలాలు సరిపడటం లేదనే కారణాన్ని చూపించి క్రీడా మైదానంలో నిర్మాణలు చేపడితే సహించేదిలేదన్నారు. విద్యార్థులకు ఆడుకునేందుకు మైదానం తప్పనిసరి అని అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు కూడా క్రీడానైపుణ్యం అవసరమని అన్నారు. కావున క్రీడా మైదానాన్ని ప్రభుత్వం గాలికి వదిలేయగా మేమే నడుం బిగించాము అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీనాయకులుసుబాన్, ముస్తాఫ్ చాంద్, మెహబూబ్, రఫీ, చాంద్, మల్లి, పాల్గొన్నారు.

## షేక్ చిన్న దస్తగిరి కుటుంబానికి ఆర్థిక సాయం : జనసేన నాయకుడు మైలేరీ మల్లయ్య



కర్నూలు ( జనస్వరం ) : కర్నూలు జిల్లా ఆళ్లగడ్డ పట్టణంలో గీతా వీధిలో నివాసముంటున్న షేక్ చిన్న దస్తగిరి కుటుంబానికి ఆళ్ళగడ్డ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఈ రోజు రూ.10వేల ఆర్థిక సహాయం అందిచడం జరిగింది అని ఆళ్ళగడ్డ జనసేన నాయకుడు మైలేరీ మల్లయ్య తెలిపారు. మైలేరీ మల్లయ్య మాట్లాడుతూ పట్టణంలోని షేక్ చిన్న దస్తగిరి కుటుంబం గురించి తెలుసుకున్న మేము చిన్న దస్తగిరి పట్టణంలో రిక్షా నడుపుతూ జీవనం సాగించే వాడని అయితే అతనికి దాదాపు 60 సంవత్సరములు పైగా వయస్సు కలిగివున్నాడు. కానీ వయోవృద్ధుడు పింఛన్ కు అన్ని అర్హతలు ఉన్న కానీ గత అధికారుల తప్పిదంతో ఆధార్ కార్డులో వయస్సు తప్పుగా పడివుండటంతో ఆ వయోవృద్ధుడైన చిన్న దస్తగిరికిపింఛన్ రాకపింఛన్ కోసం కార్యాలయం చుట్టూ ఎన్నో సార్లు అధికారుల చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగిన పింఛన్ రాక మనోవేదన ఒక వైపు అయితే కరోనా నేపథ్యంలో పనికి ఎవరూ పిలవక ఖాళీ కడుపుతో వుంటున్నారు. ఆ దంపతులకు పిల్లలు లేకపోవడంతో ఆ కుటుంబాన్ని చూసుకొనే వారే కరువయ్యారు. ఈ విషయం మాకు తెలిసి మా జనసేన పార్టీ తరపున ఆ కుటుంబానికి రూ.10 వేల (నిత్యావసర సరుకులు + డబ్బులు) అందజేశాం. నిజమైన లబ్దిదారునికి వైసిపి జగన్ ప్రభుత్వం సంక్షేమ పథకం అందిస్తున్న మాటలకు ఈ వృద్ధునికి పింఛన్ అందేలా ఈ ప్రభుత్వం చూడాలని, అలాగే ఆళ్లగడ్డ ఎమ్మెల్యే కూడా చొరవ తీసుకొని చిన్న దస్తగిరి కి పింఛన్ వచ్చేలా కృషి చేయాలని డిమాండ్ చేసారు. అలాగే ఆ కుటుంబానికి ఏం కష్టం వచ్చినా ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఆంజనేయులు, మహబూబ్ బాష, పసుల నరేంద్రయాదవ్, అక్బర్, రాజారామ్, చాకలి నరసింహ, శివ వెంకటసుబ్బయ్య, బాష, నరేష్, మోహన్ రెడ్డి, ఫయాజ్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురంలో ఇల్లు కాలిపోయిన కుటుంబానికి రూ.16 వేల మరియు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన జనసైనికులు



తూర్పు గోదావరి ( జనస్వరం ) : రామచంద్రపురం నియోజకవర్గం, కాజులూరు మండలం, శీల గ్రామంలో దళిత పేటలో నివసిస్తున్న కాంద్రకోట జయలక్ష్మి గారి పూరిపాక షాట్ సర్క్యూట్ కారణంగా దగ్ధమవడంతో వారికి మన జనసేన పార్టీ తరపున NRI మిత్రులు మరియు జనసైనికుల సహకారంతో జెడ్పీటీసీ అభ్యర్థి శ్రీ దేగల సతీష్ గారి చేతుల మీదుగా రూ.16 వేల ఆర్థిక సాయం మరియు ఒక రైస్ బ్యాగ్ ను అందివ్వడం జరిగింది. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం అనేది జనసేన పార్టీ ముఖ్య ఉద్దేశం అని శ్రీ దేగల సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు లకాని కృష్ణ చైతన్య, నున్న విష్ణు మూర్తి, కూనపరెడ్డి శివ, గొల్లపల్లి చిన్న, బత్తుల సూరిబాబు, మహాలక్ష్మీ రావు మరియు జనసైనికులు సూర్య, మణి, సాయి, వాసిరెడ్డి సతీష్, వాసిరెడ్డి శ్రీను, పులుపు రాజు, గరగా సునీల్, మణిరామ్ కుమార్, జీ. తేజ మరియు ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా అడుగులు వేసి గ్రామస్తులను ఏకం చేసిన జనసైనికుడు వాసిరెడ్డి సతీష్ ను జనసేన పార్టీ నాయకులు దేగల సతీష్ అభినందించడం జరిగింది.

## పాలకొండ జనసేన పార్టీ BSU ఆధ్వర్యంలో మంచినీరు సరఫరా ట్యాంకులు 5 పంపిణీ



శ్రీకాకుళం ( జనస్వరం ) : శ్రీకాకుళం జిల్లా వీరఘట్టం మండలం తెట్టంగి గ్రామం జెడ్పీ హై స్కూల్లో, జనసేన పార్టీ BSU ఆధ్వర్యంలో మంచినీరు సరఫరా ట్యాంకులు 5 పంపిణీ చేశారు. పవన్ కళ్యాణ్ గారు లక్ష్యాలకు అనుగుణంగా పాలకొండ నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ గర్భాన సత్తిబాబు గారి ఆదేశాల మేరకు జనసేన BSU భగత్ సింగ్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో మంచినీరు ట్యాంకులు పంపిణీ చేయడం జరిగింది. జనసేన పార్టీ తరుపున మరిన్ని సేవాకార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన భగత్ సింగ్ విద్యార్థి విభాగం జిల్లా నాయకుల గర్భాపు నరేంద్ర, మరియు జడ్.పి.హెచ్.ఎస్ తెట్టంగి ప్రధానోపాధ్యాయులు, మరియు స్టాప్, మరియు జనసేన BSU నాయకులు కూర్మా రావు, నారాయణ రావు, యువకులు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విశాఖలో క్యాన్సర్ తో బాధపతున్న సాయి ప్రియకు రూ.35,000 ఆర్థిక సహాయం చేసిన జనసేన నాయకులు



విశాఖపట్నం (జనస్వరం): విశాఖపట్నంలోని 88వ వార్డ్ వెదుళ్ళ నరవ E గంగవరం కాలనీ నందు బేబీ సాయి ప్రియ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ వారి తల్లిదండ్రులు 3 లక్షలు ఖర్చు పెట్టి వైద్యం చేయించారు. ఫలితం లేదు. ఉన్నత వైద్యం కోసం చెన్నై వెళ్ళవలసి ఉంది. కానీ వారి దగ్గర ఆర్థిక స్తోమత లేదు అని తెలుసుకొని అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో 88వ వార్డ్ జనసేన పార్టీ నాయకులు 35000/- ఇవ్వడం జరిగింది. జనసేన నాయకులు మాట్లాడుతూ ఎవరికి ఏం కష్టం వచ్చినా జనసేన పార్టీ తరుపున అండగా ఉంటామని అన్నారు. ఈ బృహత్తర కార్యక్రమానికి సహాయం అందించిన వారు వబ్బిన జనార్ధన్ శ్రీకాంత్, గల్లా రమేశ్, గండ్రెడ్డి అశోక్ కుమార్, దువ్వాడ కుమార్, సరపసిల్లి అప్పారావు, కర్రి హనుమంతరావు, దువ్వాడ మురళి, బొబ్బిలి శ్రీనివాసరావు సహాయం ఇచ్చారు.

## ఎచ్చర్లలో విద్యార్థులుకు N95 మాస్కులు పంపిణీ చేసిన జనసేన పార్టీ, జీల్ ఫౌండేషన్



ఎచ్చర్ల ( జనస్వరం ) : కరోనా వ్యాధి వ్యాప్తి సమయంలో క్లాసులుకు హాజరువుతున్న ఎచ్చెర్ల నియోజకవర్గంలో ఉన్న GHS స్కూల్, పోలీస్ క్వాటర్స్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎచ్చెర్ల, ZPHS స్కూల్, అల్లినగరం ZPHS స్కూల్, మురపకాలో ఉన్న విద్యార్థులకు, ఉపాధ్యాయులుకు ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకురాలు సయ్యద్ కాంతి శ్రీ, జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు డా.సయ్యద్ విశ్వక్షేన్ మరియు జీల్ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ సత్యసాయి N95 మాస్క్ లు మరియు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంతిశ్రీ మాట్లాడుతూ కరోనా వ్యాధి నివారణకు ప్రభుత్వం ఇస్తున్న కాటన్ మాస్కులు వ్యాధి నిరోధకతకు ఉపయోగపడవనీ అందువల్ల మేము జీల్ ఫౌండేషన్, జనసేన పార్టీ ఆధ్వర్యంలో 500 మంది విద్యార్థులుకు N95 మాస్కులు పంపిణీ చేసామని, ఇవి విద్యార్థులు ఆరోగ్య రక్షణకు ఉపయోగపడే విధంగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జీల్ ఫౌండేషన్ జిల్లా కో ఆర్డినేటర్ సత్యసాయి మాట్లాడుతూ భావి భారత దేశాన్ని ముందుకు తీసుకు వెళ్లేది విద్యార్థులే అటువంటి విద్యార్థులు ఆరోగ్యం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చూపడం బాధకరంనీ విద్యార్థులు ఆరోగ్యం దృష్టిలో పెట్టుకుని ఈ రోజు విద్యార్థులు, ఉపాధ్యాయులు కు మాస్కులు పంపిణీ చేసామనీ భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు మా జీల్ ఫౌండేషన్ ద్వారా చేస్తామని అన్నారు.

## వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి నివాళులు అర్పించిన జనసేన పార్టీ వీర మహిళలు



తూర్పు గోదావరి ( జనస్వరం ) : ఈరోజు వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి గారి 192వ జయంతి సందర్భంగా జనసేన పార్టీ వీర మహిళా విభాగం తరపున ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య ఉద్దేశం జనసేన వీర మహిళా విభాగం ఝాన్సీ లక్ష్మీబాయి గారి స్ఫూర్తితో ఏర్పాటు చేయడం జరిగింది. కావున అదే స్ఫూర్తితో అంతే పోరాటంతో ఎంతో ధైర్యంగా ఎటువంటి సమస్యనైనా ఎదుర్కొనే విధంగా జనసేన పార్టీ వీర మహిళలు సమాజంలో మహిళా సాధికారత సాధించడం కోసం బలమైన పోరాటాన్ని కొనసాగిస్తామని తెలియజేస్తూ ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళలు, జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## GHMC ఎన్నికల జనసేన పార్టీ అభ్యర్థులకు అండగా ఉండేందుకు రూ.1,00,000 ఆర్థిక సహాయం అందించిన NRI జనసైనికుడు శ్రీను




న్యూస్ ( జనస్వరం ) : NRI జనసైనికుడు శ్రీను గారు పార్టీ కోసం రూ. 1,00,000 ఆర్థిక సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. ఈ సహాయాన్ని గ్రేటర్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు అందించాలని నిర్ణయించుకున్నారు. ప్రజాదారణ ఉండి ఎన్నికల్లో తగిన ఖర్చు పెట్టే స్థోమత లేని 5 గురు అభ్యర్థులకు, ఒక్కొక్కరికి 20,000 వేల రూపాయలు చొప్పున ఇవ్వాలనుకున్నారు. అయితే ఎన్నికల నుంచి జనసేన పార్టీ తప్పుకోవడంతో ఆ డబ్బుని పార్టీకి అందజేయనున్నారు. సోషల్ మీడియాలో శ్రీను గారికి ఘనంగా అభినందనలు తెలుపుతున్నారు.

జన స్వరం
అక్షరమే ఆయుధం
www. Janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తాపత్రిక (వార సంచిక) నందు మీ గళమైన వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటనలను మన వార్తాపత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా? మీ సమస్యలను మా పత్రిక నందు విన్నవించుకోవాలని అనుకుంటున్నారా? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ క్రింది వాటికి పంపించండి.

/ 9642067900
janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తాప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము.

Phonepe/Googlepay

UPI id : janaswaram@ybl